epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

STV SAMAYAM

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 93 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 24 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |



## జనగణనకు రంగం సిద్ధం

**ఏప్రిల్ 1 నుంచి తొలిదశ..**

- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్

.. వివరాలు 2లో

దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది.ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది.

### గణతంత్ర దినోత్సవ వేళ
## బాంబు బెదిరింపు

- యూపీ, గుజరాత్‌లో స్కూళ్లకు కాల్స్
- రంగంలోకి దిగిన డాగ్, బాంబ్ స్క్వాడ్

4

గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముందు పాఠశాలలకు బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. నోయిడాలోని శివనాదర్ స్కూల్‌తో పాటు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో పలుచోట్ల ఉన్న పాఠశాలలకు బెదిరింపు మెయిల్స్ రావడంతో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు అప్రమత్తమై భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.






## లీకులను ఎవరూ నమ్మకండి

02

- సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చా
- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ
- దాదాపు 7 గంటలపై పలు రకాలుగా ప్రశ్నలు



## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

- ఆధారాలు, రికార్డుల ఆధారంగా విచారణ
- సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి

2

# వ్యవసాయం ఓ విజ్ఞానం

**జై కిసాన్‌కు తోడు.. జై విజ్ఞాన్.. జై అనుసంధాన్**
**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపు**

**సూర్యాపేటలో పలు కార్యక్రమాలకు హాజరు**

**"వ్యవసాయం ఒక విజ్ఞానమని" ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ , జై అనుసంధాన్ గా మారిందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు.**

**సూర్యాపేట, జనవరి 23:** 'వ్యవసాయం ఒక విజ్ఞానమని' ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్‌గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, మట్టపల్లిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూ-ర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు. దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి

మిగతా 2 లో



## బాసరలో వసంత పంచమి వేడుకలు

- చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు
- పట్టువస్త్రాలు సమర్పించిన శైలజారామయ్యర్

2






## నేతాజీకి ప్రధాని ఘన నివాళి

ధైర్యసాహసాలకు నిదర్శనమని వ్యాఖ్య


.. వివరాలు 4లో




### అమెరికా మరో
## సంచలన నిర్ణయం

- డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటన

.. వివరాలు 4లో



### మళ్లీ భగ్గుమన్న
## బంగారం

రూ.1,59,954

.. వివరాలు 4లో

## సజ్జనార్‌కు ఆ అర్హత లేదు



- ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు.. అది దేశ రక్షణ చర్య
- బీఆర్ఎస్ నేతలను వేధించేందుకే కుట్రలు
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

2

ఫోన్ ట్యాపింగ్ తప్పు కాదని రేవంత్ రెడ్డినే గతంలో చెప్పాడు అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దేశ రక్షణ కోసం పోలీసులు చేస్తారు. ఫోన్ ట్యాప్ చేయడం నేరం కాదని.. దేశ రక్షణ కోసం ట్యాపింగ్ చేయవచ్చని నాడు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ చెప్పిన వీడియోని చూపించారు.



2

## మేడారం జాతరకు కేంద్రం సహాయం

**రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు**

ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది.

## టీవీ సీరియల్‌లా సిట్ విచారణ

- ఫోన్ ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం
- కేసీఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది
- కేంద్రమంత్రి బండి సంజయ్

3





## సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

**2014 నుంచి నేటి వరకు అన్నింటిపైనా విచారణ**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపీ చామల లేఖ**

3

సమయం






# లీకులను నమ్మకండి

- సిట్ అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చా
- లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఫోన్ ట్యాపింగ్‌లో ముగిసిన కెటిఆర్ విచారణ
- దాదాపు 7 గంటలపై పలు రకాలుగా ప్రశ్నలు

**హైదరాబాద్, జనవరి 23:** లీకులను ఎవరూ నమ్మొద్దు.. ఇది లీకు వీరుల ప్రభుత్వమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. లీకులపై ఆధారపడి ప్రభుత్వం నడిపిస్తున్నారని సెటైర్లు గుప్పించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను సిట్ అధికారులు శుక్రవారం విచారణ జరిపారు. ఈ కేసులో కేటీఆర్‌ను అధికారులు పలు ప్రశ్నలు అడిగారు. కేటీఆర్‌ను సుమారుగా 7 గంటలకు పైగా ప్రశ్నించారు. అనంతరం తెలంగాణ భవన్‌కు చేరుకున్న తర్వాత మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సిట్ అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చానని తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. లీకులతో తమకు సంబంధం లేదని అధికారులు చెబుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ప్రస్తావించారు. కొంతమంది హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేసి.. బెదిరించామని బయట ప్రచారం జరుగుతోందని చెప్పుకొచ్చారు. ఇది వాస్తవమా? కాదా? అని సిట్‌ను తాను అడిగానని తెలిపారు. ఆ వార్తలు అవాస్తవమని అధికారులు చెప్పారని స్పష్టం చేశారు. అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చర్యలేవీ అని తాను ప్రశ్నించానని అన్నారు. ఇప్పుడు తమ ఫోన్లు ట్యాప్ కావటం లేదా అని అధికారులను నిలదీశానని తెలిపారు. తన ప్రశ్నలకు సిట్ అధికారులు నీళ్లు నమిలారని విమర్శించారు. అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడిగి వేధించారని ధ్వజమెత్తారు. విచారణ పేరుతో వేధించడం తప్ప.. వీళ్లు చేసేదేమీ లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి టెండర్లలో దొంగలు దొరికారని ఆరోపణలు చేశారు.పారిశ్రామికవేత్తకు గన్ పెడితే సిట్ ఎందుకు వేయరు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన మంత్రుల, సన్నిహితుల దోపిడీపై సిట్ వేయరా,,? అని నిలదీశారు. న్యాయం, ధర్మం అందరికీ ఒకేలా ఉండాలని చెప్పుకొచ్చారు. సెలక్టివ్‌గా లీకులు ఇచ్చి తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తనను ఎవరితోనూ కలిపి అధికారులు విచారించలేదని చెప్పుకొచ్చారు. ఈ విచారణలో తాను తప్ప మరే రావు లేరని తెలిపారు. తనను విచారణకు మళ్లీ పిలుస్తామని అధికారులు అన్నారని... బాధ్యత గల ప్రతిపక్షంగా ఏ విచారణకైనా సహకరిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## చట్టప్రకారమే ట్యాపింగ్ విచారణ

**ఆధారాలు, రికార్డుల ఆధారంగా విచారణ : సిట్ చీఫ్ సజ్జన్నార్ వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 23:** మాజీ మంత్రి కేటీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణకు శుక్రవారం హాజరైన అనంతరం సిట్ చీఫ్ సజ్జనార్ స్పందించారు. ఆధారాలు, రికార్డులు ముందుంచి కేటీఆర్‌ను విచారణ జరిపామని స్పష్టం చేశారు. సాక్ష్యులను ప్రభావితం చేయొద్దని చెప్పామని తెలిపారు. అవసరమైతే మళ్లీ విచారణకు పిలుస్తామని చెప్పామని ప్రస్తావించారు. కేటీఆర్‌ను ఒంటరిగానే విచారించామని సజ్జనార్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేవలం భద్రతా కారణాల దృష్ట్యా మాత్రమే జరిగిందని వివరించారు. ఇందులో ఎలాంటి చట్టవ్యతిరేకత లేదని కొన్ని మీడియా వర్గాలు, వ్యక్తులు నిరాధారమైన, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ప్రచారం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వెల్లడించారు. దర్యాప్తు సంస్థకు ఇలాంటి తప్పుడు కథనాలతో సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ దర్యాప్తు పూర్తిగా చట్టప్రకారం, నిష్పక్షపాతంగా, వృత్తిపరమైన ప్రమాణాలతో జరుగుతోందని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, న్యాయమూర్తులు, ప్రముఖులతో సహా వేలాది మంది పౌరుల ఫోన్లను అనధికారికంగా, చట్టవిరుద్ధంగా ఇంటర్‌సెప్షన్ (ట్యాపింగ్), నిఘా పెట్టారనే ఆరోపణలపై తాము విచారణ చేస్తున్నామని సజ్జనార్ స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ నేరం కాదు..
# అది దేశ రక్షణ చర్య

**బీఆర్ఎస్ నేతలను వేధించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు**

**సిట్ విచారణాధికారిగా సజ్జనార్‌కు నైతిక అర్హత లేదు: ఆర్ఎస్ ప్రవీణ్**

**హైదరాబాద్, జనవరి 23 :** తెలంగాణలో సంచలనం సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఫోన్ ట్యాపింగ్ ప్రక్రియపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఒక నేరం కాదని, దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం ప్రభుత్వాలు చేసే ఒక సాధారణ చట్టబద్ధమైన ప్రక్రియ అని ప్రవీణ్ కుమార్ వివరించారు. ఈ ప్రక్రియ స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఉందని, గతంలో ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా దీనిని సమర్థించారని గుర్తు చేశారు. అత్యంత గోప్యంగా ఉండాల్సిన ఈ నిఘా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ అవసరాల కోసం బజారున పడేసిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును విచారిస్తున్న సిట్ చీఫ్‌గా సీపీ సజ్జనార్ ఉండటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. గతంలో 'నోటుకు ఓటు' కేసులో ఫోన్ ట్యాపింగ్ చేశారని సజ్జనార్‌పైనే ఆరోపణలు ఉన్నాయని, అలాంటి వ్యక్తికి ఇప్పుడు ఈ కేసును విచారించే నైతిక అర్హత ఎక్కడుందని ప్రశ్నించారు. కేవలం రాజకీయ నాయకులను వేధించడానికే సజ్జనార్ నాయకత్వంలో సిట్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు సంబంధం లేని కేసుల్లో వారిని విచారణకు పిలవడం దారుణమన్నారు. రాష్ట్ర సంపదను పక్క రాష్ట్రాలకు దోచుకుపోతున్న కాంగ్రెస్ నేతల అవినీతిని బీఆర్ఎస్ అడ్డుకుంటున్నందునే, తమ నాయకులపై ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ వంటి అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# వ్యవసాయం ఓ విజ్ఞానం



మొదటి పేజీ తరువాయి

లబ్దిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్‌నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ వసంత పంచమి రోజున పవిత్ర కృష్ణానది తీరాన ఉన్న మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషమని అన్నారు. అలాగే రైతులకు ఉపయోగపడే వ్యవసాయ కళాశాలకు, విద్యార్థులకు ఉపయోగపడే నవోదయ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. 'వ్యవసాయం ఒక విజ్ఞానమని', ఇంతకు పూర్వం దేశంలో జై జవాన్, జై కిసాన్, నినాదం ఉ ండేదని, ఆ తర్వాత జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం వచ్చిందని,ప్రస్తుతం ఇది జై జవాన్ ,జై కిసాన్, జై విజ్ఞాన్, జై అనుసంధాన్ గా మారిందని తెలిపారు. గంగ ,యమునా, సరస్వతి లాగే కృష్ణ, గోదావరి, కావేరి నదులు ఉండడం, మట్టపల్లిలో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని అన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయం సాగు చేయడం, ప్రత్యేకించి పామాయిల్ పెంపకం చేపట్టడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ రైతులకు రెండు కోట్ల 47 లక్షల రూపాయల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాల ప్రోసీడింగ్స్ ను అందజేశారు. అంతేకాక స్వయం సహాయక మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద 504 కోట్లు, ఆదాయ వనరుల ను పెంపొందించేందుకు మరో 89 కోట్ల రూపాయల చెక్కులను అందజేశారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో ఏ రాష్ట్రంలో పండించని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వరి ధాన్యాన్ని పండిస్తున్నామని, దేశంలో ఎక్కడా లేనివిధంగా 85శాతం మందికి ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. మట్టపల్లి అభివృద్ధికి తన వంతు శాయ శక్తుల ఇదివరకే కృషి చేశానని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. హుజూర్నగర్ నుండి మట్టపల్లి వరకు 80 కోట్ల రూపాయలతో డబుల్ రోడ్డు మంజూరు చేశామని, గతంలో 50 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మించామని చెప్పారు. కృష్ణ ,గోదావరి జిల్లాలో ఒక చుక్క నీటిని కూడా వదులుకోమని, కృష్ణ,గోదావరి జలాల హక్కులు కాపాడుకునేందుకు ఏ పోరాటైనకైనా సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. హుజూర్నగర్, కోదాడ ప్రజల జీవితాల్లో వెలుగు నింపడమే తన లక్ష్యమన్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా 150 కోట్ల రూపాయలతో వ్యవసాయ కళాశాల, 50 కోట్ల రూపాయలతో కోదాడ సమీపంలో జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషమని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఐటీ ,ఏఐ కన్నా వ్యవసాయ రంగమే ముందుంటుందని, సాఫ్ట్ వెర్, ఐటి సెక్టార్ ల నుండి వచ్చి వ్యవసాయ రంగంలో పనిచేసే రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణ దేశానికే వరి అందించే ఏకైక రాష్ట్రం గా మారిందని, వ్యవసాయ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా వ్యవసాయ కళాశాలలు లేని ఉ మ్మడి జిల్లాలలో వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగానే నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలలో వ్యవసాయ కళాశాలలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రెండు కోట్ల 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి తెలంగాణ రైతులు దేశంలోనే ముందున్నారని, అలాగే ఇతర పంటల విషయంలో సైతం రాష్ట్ర రైతులు ముందు నిలుస్తున్నారని, ప్రత్యేకించి ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం పామాయిల్ పంటలో దేశంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందని, ప్రస్తుతం 10 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు పండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా సన్నబియ్యాన్ని సాగు చేయడంతో పాటు, పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్న ఘనత తమదేనన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి ,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అల్తాఫ్ జానయ్య, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడారు. మ్మెల్సీ శంకర్ నాయక్ వందన సమర్పణ చేయగా, పార్లమెంట్ సభ్యులు కుందూర్ రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, కుందూర్ జయవేర్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాసరలో వసంతపంచమి వేడుకలు

**చిన్నారులకు జోరుగా అక్షరాభ్యాసాలు**

**నిర్మల్, జనవరి 23:** బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్ ప్రత్యేక కమిషనర్ శైలజారామయ్యర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆమెతో పాటు జిల్లా కలెక్టర్ తదితరులు ఆలయానికి చేరకుని వసంతపంచమి ఉత్సవాల్లో పాల్గొన్నారు. బిజెపి పక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొన్నారు. ఉదయం ఆలయం చేరుకున్న శైజలారామయ్యర్‌కు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. శ్రీ జ్ఞాన సరస్వతీదేవిని దర్శించుకునేందుకు శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయంలో రద్దీ నెలకొంది. క్యూలైన్లలో బారులు తీరారు. చిన్నారులకు అక్షరాభ్యాసం కోసం పెద్ద ఎత్తున తల్లిదండ్రులు కూడా తరలివచ్చారు. అమ్మవారి సన్నిధిలో చిన్నారులతో అర్చకులు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. తెల్లవారుజామున 1.30 గంటలకు శ్రీ జ్ఞాన సరస్వతీదేవి, మహాలక్ష్మి, మహాకాళి అమ్మవార్లకు అభిషేకంతో పాటు మంగళవాయిద్య సేవ, సుప్రభాత సేవ, అభిషేకం నిర్వహించారు. వేకువజామున జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్,



మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో అంజనాదేవి, సీఐ కిరణ్, ఎస్సై నవనీత్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు దేవస్థానం తరఫున పాలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. తెల్లవారు జామునుంచే ప్రత్యేక అక్షరాభ్యాసం, కుంకుమార్చన పూజలు మొదలయ్యాయి. వేకువ జామునుంచే భక్తుల రద్దీ కొనసాగుతోంది. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు.

# జనగణనకు రంగం సిద్ధం

- ఏప్రిల్ 1 నుంచి తొలిదశ..
- 33 ప్రశ్నలతో వివరాల సేకరణ
- గెజిట్ విడుదల చేసిన సర్కార్



**న్యూఢిల్లీ, జనవరి 23:** దేశ వ్యాప్తంగా జనగణనకు రంగం సిద్ధమైంది. రెండు దశల్లో జనగణన చేపట్టాలని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. జనగణనలోనే కులగణన కూడా కేంద్రం చేపట్టనుంది. 2026 ఏప్రిల్ 1 నుంచి తొలిదశ జనగణన ప్రారంభం కానుంది. తొలిదశలో గృహ గణన కోసం కేంద్ర హోం శాఖ ప్రశ్నావళిని రూపొందించింది. 33 ప్రశ్నలతో మోదీ సర్కార్ గెజిట్ విడుదల చేసింది. ఇంటి వివరాలతో పాటు ఇంటర్‌నెట్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల వాడకం, వాహన వినియోగం వంటి వివరాలు కూడా సేకరించాలని ఆదేశించింది. కుటుంబంలో ఎవరెవరు ఏయే పని చేస్తున్నారో స్పష్టమైన వివరాలు సేకరించాల్సిదే కేంద్రం తేల్చి చెప్పింది. ఏ విధమైన మరుగుదొడ్డి ఉందో రికార్డుల్లో స్పష్టంగా చెప్పాలని గణన అధికారులకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. స్నానాల కోసం ఏ తరహా బాత్‌రూం ఉందో వివరాల్లో పొందుపరచాలని తెలపాలని వెల్లడించింది. వంట కోసం వాడుతున్న గ్యాస్ కనెక్షన్ వివరాలను కూడా అధికారులు సేకరించనున్నారు. ఇంటి యజమాని ఎస్సీ, ఎస్టీ, ఇతర ఏ వర్గానికి చెందిన వారో అనే వివరాలు తప్పక నమోదు చేయాల్సి ఉంటుంది.

# మేడారం జాతరకు కేంద్రం సహాయం

**రూ.3 కోట్ల 70 లక్షల నిధుల విడుదల**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చొరవతో మంజూరు**

**న్యూఢిల్లీ, జనవరి 23:** ఎట్టకేలకు మేడారం జాతరకు కేంద్రం భారీ సహాయాన్ని అందించింది. కేంద్ర ప్రభుత్వం రూ.3 కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసింది. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం జాతరకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో ఈ నిధులను విడుదల చేసింది. కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా నిధులు మంజూరు చేశాయి. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే మేడారం జాతరకు దేశ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు తరలివస్తుండటంతో.. భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ఈ నిధులను విడుదల చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.కేంద్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో 'గిరిజన సర్క్యూట్' పథకం కింద ఇప్పటికే మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ పథకం కింద గతంలో సుమారు రూ.80 కోట్ల వ్యయంతో ములుగు, లక్నవరం, మేడారం, తాడ్వాయి, దామరవాయి, మల్లూరు, బొగత జలపాతం వంటి ప్రాంతాల్లో పర్యాటకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు కల్పించారు. రోడ్లు, వసతి సౌకర్యాలు, పర్యాటక సమాచార కేంద్రాలు, ఇతర సదుపాయాలు కల్పించడంతో ఈ ప్రాంతాలకు పర్యాటక ఆకర్షణ మరింత పెరిగింది. సమ్మక్క - సారలమ్మల జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతర గిరిజన సంప్రదాయాలు, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ప్రతి జాతరతో భక్తుల సంఖ్య పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా సహకారం అందించడం గిరిజన సంస్కృతి పరిరక్షణకు తోడ్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా పొందిన రామప్ప దేవాలయం అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.140 కోట్లను వెచ్చిస్తోంది. రామప్ప ఆలయం, మేడారం జాతర, పరిసర అటవీ ప్రాంతాలు అన్నింటినీ కలిపి తెలంగాణ గిరిజన, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గుర్తింపునిచ్చేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అమ్మవార్లకు బంగారం(బెల్లం)



సమర్పించి మొక్కులు తీర్చుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి, పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తుల రవాణా సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే శాఖ జాతర జరిగే నాలుగు రోజుల పాటు 30 ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ఈ రైళ్ల ద్వారా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి భక్తులు సులభంగా మేడారం చేరుకునేలా ఏర్పాటు చేశారు.

# ఇంకెన్నాళ్లీ డైవర్షన్ పాలిటిక్స్

- సృజన్ బాగోతంతో సిట్ నోటీసులు
- రెండేళ్లయినా లీకుల వ్యవహారమేనా
- కోల్ స్కామ్‌తో పతనం ఖాయం
- హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్, జనవరి 23:** సీఎం రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్ అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సెటైర్లు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నాడు కోల్ స్కాం యూపీఏ ప్రభుత్వ పతనానికి కారణమైందని ప్రస్తావించారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కోల్ స్కాం నాందిగా మారిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది బాగోతం బయటపెట్టినందుకే నోటీసులు పంపించారని చెప్పుకొచ్చారు. కోల్ స్కాంపై సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉడత బెదిరింపులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. ధైర్యం ఉంటే సిట్ విచారణ వీడియో బయటపెట్టాలని సవాల్ విసిరారు. లీకులతో ప్రభుత్వాన్ని ఎంతకాలం నడుపుతారని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. సిట్.. పొట్టు.. లట్టుకి భయపడేది లేదని ఎద్దేవా చేశారు. మీ అవినీతిని బయటపెట్టే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు.



సింగరేణిలో సోలార్ పవర్ స్కాం బయటపడిందని ఆరోపించారు. నాడు సింగరేణి సిరుల గనిగా ఉండేదని తెలిపారు. నేడు సింగరేణి సృజన్ గనిగా మారిందని విమర్శలు చేశారు. మంత్రుల మధ్య వాటాల పంచాయతీ నడుస్తోందని ఆరోపించారు. మంత్రుల పంచాయతీ కాంగ్రెస్‌కు ఉరితాడులా మారిందని ఆక్షేపించారు. సృజన్ వ్యవహారం బయటపెట్టిన తర్వాత.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేదని విమర్శించారు. అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే సిట్ నోటీసుల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హరీశ్‌రావు ఆగ్రహించారు. సిట్ విచారణపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. లోపల ఏదో జరుగుతోందని తప్పుడు లీకులు ఇస్తున్నారని ఆరోపించారు. లీకులతో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. కట్టుకథలతో ఇంకెన్నాళ్లు ప్రభుత్వాన్ని నడుపుతారని నిలదీశారు. సీఎం రేవంత్‌రెడ్డి బంధువు భూ కుంభకోణాన్ని ఆధారాలతో సహా బయటపెట్టామని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఆధారాలతో సహా బయటపెట్టేసరికి ప్రభుత్వానికి కంటిమీద కునుకు లేకుండా అయ్యిందని ఎద్దేవా చేశారు. కుంభకోణం ఎలా బయటకు వచ్చిందని వారంతా తలలు పట్టుకుంటున్నారని తెలిపారు. సింగరేణిలో 107 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్‌లో పెద్ద కుంభకోణం జరిగింది. ఎంఎస్ఎంఈలు పాల్గొనకూడదని మూడింటికి కలిపి ఒకేసారి టెండర్లు పిలిచారు. సోలార్ పవర్ టెండర్ అనుమతులు కఠినం చేశారు. ప్రభుత్వం అనుకున్న వారికి టెండర్లు కట్టబెట్టేందుకు నిబంధనలు మార్చారు. దేశ వ్యాప్తంగా ఒక మెగావాట్ సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.3కోట్లు అవుతుంది. రాష్ట్రంలో మాత్రం ఒక మెగావాట్ సోలార్ ఉత్పత్తికి రూ.5.04 కోట్లు ఇచ్చారు. అదనంగా సింగరేణి భూములు కూడా ఇచ్చారు. సింగరేణిలో సోలార్ పవర్ ఉత్పత్తికి రూ.214 కోట్లు అదనంగా చెల్లించారు. సింగరేణిలో మరో సోలార్ పవర్‌ప్లాంట్‌లోనూ స్కామ్ చేశారు. బొగ్గు కుంభకోణాన్ని బీఆర్ఎస్ బయటపెట్టిన తర్వాతే కిషన్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారన్నారు.



# జంపన్న వాగులో ముగ్గురి మునక

## కాపాడిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది

### సకాలంలో స్పందించి 5వ బెటాలియన్ పోలీసులు

### సిబ్బంది ధైర్యసాహసాలను అభినందించిన కమాండెంట్

**తాడ్వాయి, జనవరి 23:** మేడారం మహా జాతరలో జంపన్న వాగు వద్ద శుక్రవారం పుణ్యస్నానాలు చేస్తూ ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోతున్న ముగ్గురు భక్తులను ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి కాపాడారు. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన మేకల జంపయ్య (36), మేకల సరిత (14), మేకల శిరీష (13) జంపన్న వాగులో స్నానం చేస్తుండగా అకస్మాత్తుగా లోతైన ప్రాంతంలోకి వెళ్లి నీటిలో మునిగిపోసాగారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆందోళన చెందగా, అక్కడ విధుల్లో ఉన్న ఎస్డీఆర్ఎఫ్ 5వ బెటాలియన్ కానిస్టేబుళ్లు రాందాస్, ప్రవీణ్, రాజశేఖర్, రవి, రాజు, హరీష్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా నీటిలోకి దూకారు. మునిగిపోతున్న ముగ్గురిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. తమ వారి ప్రాణాలు కాపాడిన పోలీసులకు బాధితుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ ధన్యవాదాలు తెలిపారు. సిబ్బంది సమయస్ఫూర్తిని, సాహసాన్ని 5వ బెటాలియన్ కమాండెంట్ కె.సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా అభినందించారు. మేడారం వంటి భారీ జాతరలో భక్తుల ప్రాణ భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యతని కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా ఎదుర్కోవడానికి ఎస్డీఆర్ఎఫ్ బృందాలు వాగు వద్ద నిరంతరం అప్రమత్తంగా ఉంటాయని భక్తులకు భరోసా ఇచ్చారు.

# టీవీ సీరియల్‌లా సాగుతున్న సిట్ విచారణ

- ట్యాపింగ్ దొంగలను పట్టుకోని ప్రభుత్వం
- కేసీఆర్ కుటుంబం ఎందరి జీవితాలనో నాశనం చేసింది
- కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జనవరి 23:** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ సీరియల్‌లా కొనసాగుతోందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. దొంగే దొంగ అన్నట్లు కేటీఆర్ వ్యవహారం ఉందన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సంజయ్ మాట్లాడారు. సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలాడుతోందని విమర్శించారు. కేటీఆర్ సిరిసిల్ల కేంద్రంగా అక్రమంగా ఫోన్లు ట్యాప్ చేయించారు. ఆయన చేసిన దారుణాలతో కొన్ని కుటుంబాలు మునిగాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి అరెస్టులు జరగవు. కేసీఆర్ కుటుంబసభ్యులను అరెస్ట్ చేసే ధైర్యం ఈ ప్రభుత్వానికి లేదని తేలిపోయింద న్నారు. దేశభద్రత కోసం జరిగే ట్యాపింగ్‌కు..తెలంగాణలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధమే లేదు. మావోయిస్టుల పేరుతో హీరోయిన్లు, వ్యాపారులు, రాజకీయ నేతలు, జడ్జీల ఫోన్లు ట్యాప్ చేశారు. సిట్‌లో మంచి అధికారులు ఉన్నారు.. కానీ ప్రభుత్వం వారికి స్వేచ్ఛను ఇవ్వడం లేదన్నారు. ఈ కేసులో ఒక్క రాజకీయ నేతనైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలో ఉండి ఉంటే కేసీఆర్ కుటుంబ సభ్యులపై చర్యలు



చేపట్టేవాళ్లం. తప్పు చేసిన నేతలు, అధికారులను అరెస్ట్ చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చాలా మంది పారాశ్రామిక వేత్తలను బెదిరించి కోట్లు వసూలు చేశారని ఆరోపించారు. సినిమా హీరోయిన్ల ఫోన్లను ట్యాప్ చేసి లాభపడ్డారని ఆరోపించారు. స్వయంగా తన ఫోన్ ట్యాప్ అయిందని సీఎం,పలువురు మంత్రులే చెప్పారన్నారు.. జడ్జిల ఫోన్లు, ప్రతిపక్ష నేతల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారని బండి సంజయ్ చెప్పారు. కేసీఆర్ కుటుంబమే ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిందన్నారు బండి సంజయ్. ఎలక్టోర్ బాండ్ల పేరుతో బీఆర్ఎస్ కోట్లు వసూలు చేసిందన్నారు. ఎంత మంది ఆస్తులను జప్తు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ పోలీస్ అధికారి ప్రభాకర్ రావును కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఇంత హడావుడి చేస్తున్న సిట్ ఏం సాధించిందని బండి సంజయ్ ప్రశ్నించారు. ఇప్పటి వరకు ఒక్క రాజకీయ నేతను అరెస్ట్ చేయలేదన్నారు. కాంగ్రెస్ కొండను తవ్వి ఎలుకను పట్టుకోలేకపోతుందన్నారు. ఫోన్ ట్యాపింగ్ తో వేల కోట్ల రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సిట్ విచారణ పేరుతో ప్రభుత్వం టైం పాస్ చేస్తుందన్నారు బండి సంజయ్ . స్వయంగా కేసీఆర్ కూతురే ఫోన్ ట్యాప్ అయిందని చెప్పిందన్నారు. కేసీఆర్ భయానికి యాచకులు కూడా వాట్సప్ కాల్స్ మాట్లాడుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలోనే ఫోన్ ట్యాపింగ్ పై కంప్లైంట్ చేశానని బండి సంజయ్. తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏర్పాటు చేసిన సిట్‌లో ఆఫీసర్లు నిజాయితీ పరులని.. వారికి స్వేచ్ఛనివ్వాలన్నారు బండి సంజయ్. అవినీతి ఆరోపణలను డైవర్ట్ చేయడానికి హడావిడి చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని అరెస్ట్ చేసే దమ్ము రేవంత్ సర్కార్ కు లేదన్నారు బండి సంజయ్. ఏఐసీసీ ఆఫీస్ కు ..ఫాంహౌస్ కు డీల్ కుదరడం లేదని అందుకే కేసును సాగదీస్తున్నారని చెప్పారు. అన్ని ఆధారాలుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తప్పు చేసిన పోలీసులు, అధికారులపై చర్యలు తీసుకుంటేనే ప్రజలకు నమ్మకం కల్గుతుందన్నారు బండి సంజయ్.

# మేడారం జాతరలో ప్రమాదం

## ఎల్ఈడీ బోర్డు పడి భక్తునికి గాయాలు



**తాడ్వాయి, జనవరి 23:** మేడారం మహా జాతరలో శుక్రవారం ఒక స్వల్ప ప్రమాదం చోటుచేసుకుంది. హరిత హోటల్ వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఎల్ఈడీ లైటింగ్ నేమ్ బోర్డు అకస్మాత్తుగా కూలిపోవడంతో ఓ భక్తుడు గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే.. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలం రాంపూర్ గ్రామానికి చెందిన ఎడ్ల నరసయ్య అనే భక్తుడు జాతరకు వచ్చి, హరిత హోటల్ వై జంక్షన్ సమీపంలోని ఎల్ఈడీ నేమ్ బోర్డు స్టాండ్ పక్కన నిలబడి ఉన్నాడు. అయితే, ఆ స్టాండ్ అకస్మాత్తుగా పక్కకు ఒరిగి నరసయ్యపై పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆయనకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమ నించిన తోటి భక్తులు తక్షణమే స్పందించి, బాధితుడిని సమీపం లోని టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనకు ప్రథమ చికిత్స అందించి, అవసరమైన వైద్య సేవలు అందజేశారు. ప్రస్తుతం బాధితుడి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం. భారీగా భక్తులు తరలివస్తున్న తరుణంలో ఇలాంటి బోర్డులు, స్టాండ్లు పటిష్టంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# బీఆర్ఎస్ నేతలతో కేటీఆర్, హరీష్‌రావు భేటీ

**హైదరాబాద్, జనవరి 23:** సిట్ కార్యాలయానికి వెళ్ళేముందు తెలంగాణ భవన్ లోపల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీ అయిన కేటీఆర్, హరీష్‌రావు భేటీ అయ్యారు. ఆతర్వాత కేటీఆర్ మీడియా తో మాట్లాడారు. ఈ కేసులో ఏమీ లేదు. మాకు ఏం సంబంధం లేదని కేటీఆర్ తెలిపారు. పదిసార్లు పిలిచినా హాజరవుతా.. అటెన్షన్ డైవర్షన్ కోసమే ఈ కుట్రలు అని మండిపడ్డారు. రేవంత్.. తన మంత్రులతో సహా మా అందరి ఫోన్లు ట్యాప్ చేస్తున్నాడు అని కేటీఆర్ ఆరోపించారు. రూ.50 లక్షలతో నోటుకు ఓటులో దొరికిన ఒక దొంగ ఇవాళ ముఖ్యమంత్రిగా ఉండటం వల్లే.. ఈ రాజకీయ కక్ష సాధింపులు అని అన్నారు. 6 గ్యారెంటీల మోసం, 420 హామీల దగా, సింగరేణి బొగ్గు కుంభకోణం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు ఈ కుతంత్రాలు అన్ని ÷ర్ అయ్యారు. నాలుగు కోట్ల ప్రజలను నయవంచన చేసిన ముఖ్యమంత్రిని వదిలిపెట్టం.. కాంగ్రెస్ ను బొంద పెట్టేదాకా నిద్రపోం అని కేటీఆర్ తెలిపారు. విచారణలో ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతామని వెల్లడించారు. ప్రభుత్వం రాజకీయ డ్రామా ఆడుతోంది.. కెసిఆర్ సైనికులు గా ఉద్యమం నుంచి ఉద్భవించిన నాయకత్వం బీఆర్ఎస్ ది



అని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పదేళ్లు అధికారంలో ఉన్నాము. మేము ఎప్పుడూ తప్పుడు పనులు చేయలేదు.. మేము టైం పాస్ రాజకీయాలు చేయలేదు.. ప్రతిపక్షాలను వేధించ లేదన్నారు. విచారణ లకు భయపడే వారు ఎవరూ లేరని తెలిపారు. రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయి లాగా మారిందని ఎద్దేవ చేశారు. రోజుకో అంశం తో డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. పుట్టిన భూమి సాక్షిగా అక్రమ, అనైతిక పనులు నేను చేయలేదు. నేను డ్రగ్స్ తీసుకుంటానని.. నాకు హీరోయిన్ లతో సంబంధాలు ఉన్నాయని ప్రచారం చేశారన్నారు. మా కుటుంబాలను ఇబ్బంది పెట్టారు.. అయినా నేను ఎప్పుడూ భయపడలేదు.. హీరోయిన్‌ల ఫోన్‌లు ట్యాప్ అయ్యాయని మీరే లీకులు ఇచ్చారు.. మళ్ళీ ఏమి లేదని మీరే అన్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పుడు ఫోన్ లు ట్యాప్ అవ్వడం లేదని పోలీసులు చెబుతారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ విషయంపై డీజీపీ శివదర్ రెడ్డి మీడియా ముందు చెబుతారా అని ప్రశ్నించారు. బొగ్గు స్కాం ను హరీష్ రావు బయట పెట్టారు.. మంత్రులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించలేదు.. హరీష్ రావు కు నోటీసులు ఇచ్చి పిలిస్తే.. వాళ్లకు ఎలా సమాధానం చెప్పాలో అలా చెప్పాడని తెలిపారు. రాష్ట్రంలో దోపిడి దొంగల ముఠా ప్రభుత్వం ఉంది. రాష్ట్రంలో కొందరు పోలీసులు ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# మెతకు ఆనంద్‌కు స్పీకర్ నోటీసులు

**వికారాబాద్, జనవరి 23:** వికారాబాద్ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్‌కు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ లీగల్ నోటీసులు పంపారు. తన న్యాయవాది ద్వారా ఈ నోటీసులు పంపిన స్పీకర్.. పలు అంశాలను అందులో ప్రస్తావించారు. ఆనంద్ తనపై నిరాధార ఆరోపణలు చేసి వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మానసికంగా క్షోభ పెట్టినందుకు మాజీ ఎమ్మెల్యే రూ.10కోట్ల నష్ట పరిహారం చెల్లించాలని స్పీకర్ నోటీసుల్లో పేర్కొన్నారు. అలాగే వారం రోజుల్లో బహిరంగంగా తనకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేకపోతే చట్టం ప్రకారం.. న్యాయస్థానాల ద్వారా తగు చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. మెతుకు ఆనంద్ ఈ ఏడాది జనవరి 14, 19 తేదీల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. తనపై నిరాధార, తప్పుడు, అసత్య, అభూత కల్పనలు, కట్టు కథలతో కూడిన అవినీతి ఆరోపణలతో పాటు చేశారని ధ్వజమెత్తారు. తన వ్యక్తిగత జీవితానికి, గౌరవానికి భంగం కలిగించే విధంగా ఆ వ్యాఖ్యలున్నాయని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసుల్లో వివరించారు.



# సింగరేణి టెండర్లపై విచారణ జరపండి

## 2014 నుంచి అన్నింటిపైనా విచారణ

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఎంపి చామల లేఖ

**న్యూఢిల్లీ,జనవరి 23:** సింగరేణిలో 2014 నుంచి ఇప్పటి వరకు జరిగిన అన్ని టెండర్లపై సమగ్ర విచారణ జరిపించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో తలెత్తిన వివాదంపై తక్షణమే స్పందించి ఇద్దరు సభ్యులతో కూడిన బృందాన్ని విచారణకు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కేవలం నైనీ కోల్ బ్లాక్ టెండర్ రద్దు అంశానికే ఈ



విచారణను పరిమితం చేయొద్దని కోరారు. సింగరేణిలో గడిచిన పదేళ్లలో జరిగిన అన్ని టెండర్లు, అధికారిక ప్రక్రియలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమగ్ర విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాను బలంగా నమ్ముతున్నానని పేర్కొన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో 2014వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు జరిగిన అన్నిటెండర్లు, కాంట్రాక్టులు, అధికారిక నిర్ణయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు. కేసీఆర్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోపాటు, ప్రస్తుతం కొనసాగుతున్న టెండర్ ప్రక్రియలను కూడా ఈ విచారణ పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. సింగరేణి సంస్థ ప్రయోజనాలను కాపాడే దిశగా, గత పదేళ్లుగా టెండర్ల కేటాయింపుల్లో ఏవైనా అవకతవకలు జరిగి ఉంటే, వాటిని తెలంగాణ ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. సింగరేణి లాంటి ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థలో పారదర్శకత, ప్రజాహితాన్ని కాపాడటం అత్యంత అవసరమని చెప్పుకొచ్చారు. కిషన్‌రెడ్డి వెంటనే స్పందించి 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని టెండర్ల ప్రక్రియలను ఈ ఉన్నత స్థాయి విచారణ బృందం పరిధిలోకి తీసుకురావాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కోరారు.




సంపాదకీయం

# మహిళా శక్తికి ఐద్వా చిరునామా కావాలి!

మహిళలు అన్ని రంగాల్లో విప్లవం, విజయాలు సాధిస్తున్నా ఇంకా ఎక్కడో లోటు కనిపిస్తూనే ఉంది. నేటికీ మహిళలు భారతదేశంలో స్వేచ్ఛగా తిరగలేని దుస్థితిలోనే ఉన్నారు. ధైర్యంగా ఒంటరిగా వెళ్లలేని పరిస్థితులు నేటికీ ఉన్నాయి. బట్టల విషయంలో ఇటీవల నటుడు శివాజీ చేసిన ఓ వ్యాఖ్యపై రచ్చ చేశారే తప్ప..అందులో నిజమెంత అన్నది మహిళలే ఆలోచించలేకపోయారు. అంగాంగ ప్రదర్శన, కురచ బట్టలు, అర్ధనగ్న ప్రదర్శన వంటివన్నీ ఏ స్వేచ్ఛ కిందకు వస్తాయో చెప్పాలి. యత్ర నార్యంతు పూజ్యతే.. అన్న నానుడిని తుంగలో తొక్కాం. ప్రధానంగా మృగసామ్రాజ్యం ఇంకా నడుస్తోంది. ఈ సమాజం మారాలంటే ఇంకొంత కాలం పడుతుంది. అందుకు మనమంతా పోరాడాలి. మహిళలను, చిన్నపిల్లలను గౌరవించే దాకా పోరాడాలి. వారికి రక్షణ కల్పించే వరకు పోరాడాలి. వారు స్వేచ్ఛగా తిరగగలిగే పరిస్థితులు వచ్చే వరకు పోరాడాలి. ఇవన్నీ కూడా సమిష్టి పోరాటాలతోనే సాధ్యం అవుతాయి. పనిప్రదేశాలు, ఉద్యోగాలు, బస్సులు, రైళ్లు, రాజకీయ పార్టీలు, సినిమాలు.. విద్యారంగం..ఇలా ఒక్కటేమిటి అన్ని చోట్లా మృగాళ్ల పెత్తనమే తప్ప ఆడ పెత్తనం కానరావడం లేదు. నేటి పాలనలో మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న హక్కులన్నీ కాలరాయబడుతున్నాయి. పాలనారంగంలో మహిళలు అక్కడక్కడా ఉంటున్నా న్యాయం దక్కడం లేదు. మమతా బెనర్జీ లాంటి మహిళ పాలనలో ఉన్న బెంగాల్లో కూడా నిత్యం అత్యాచారాలు సాగుతున్నాయి. ఇలాంటి వాటిపై మమతా బెనర్జీ పోరాడడం లేదు. తన పాలనలో మహిళలను సురక్షితంగా ఉన్నారని ధైర్యంగా చెప్పలేక పోతున్నారు. అంటే మహిళలకు అధికారం అప్పగించినా దానిని సరిగా వినియోగించడం లేదని సగటు మహిళ అర్థం చేసుకోవాలి. ఎంత ఎదిగినా పురుషాధిక్యం పోవడం లేదు. ఎందుకనే కారణాలను వెతకాలి. వాటిపై పోరాడాలి. స్త్రీలను మళ్లీ ఇంటికే, వంటింటికే పరిమితం చేసే ఆలోచన నుంచి బయట పటడం లేదు. లైంగిక దాడులకు గురిచేస్తున్నారు. రక్షణ కరువైన సమాజంలో బతుకుతున్నారు. ఇటువంటి నేపథ్యంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా అఖిల భారత మహాసభలు ఈ నెల 25 నుండి పోరాటాల గడ్డ తెలంగాణలో జరగబోతున్నాయి. తన భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించుకోబోతున్న ఈ సభల సందర్భంగా ఐద్వా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఎంతసేపు మనువాదం అంటూ తిట్టి పోసుకోవడం మానాలి. అసలు మనువాదం అంటే ఈ సమాజానికి తెలియదు. తెలిసిందల్లా ఆడవాళ్లను అణచివేయడం. దీనిపై ఐద్వా చర్చించాలి. అన్నింటికన్నా ముందు.. మహిళలను ఐద్వా గొడుగు కిందకు తీసుకుని వచ్చి ఉద్యమించాలి.ఇదేదో లెఫ్ట్ పార్టీల మహిళా సంఘం అన్న భావన నుంచి బయటపడేయాలి. హైదరాబాద్ నగరంలో ఐద్వా ఆలిండియా మహాసభలు జరగబోతున్న వేళ...ప్రస్తుత సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించాలి. అంటే మహిళా సమాజం ఎదుర్కొంటున్న సమయలను చర్చించాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మహాసభలకు అత్యంత ప్రాధాన్యం వుంది. ఇప్పుడు మహిళా లోకానికి చాలా అవసరమైన సూచనలు, సలహాలు చేయాల్సిన అవసరం ఐద్వాపై ఎక్కువగా ఉంది. మహిళల్లోనూ కలువివక్ష ఉంది. వర్ణ వివక్ష ఉంది. మహిళలంతా ఒక్కటే అన్న భావన నేటికీ రాలేదు. అందుకే మహిళల గొంతు ఇంకా బలంగా వినిపించాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇంట్లోనే కాదు సమాజంలో కూడా కలసికట్టుగా నినదించే స్థాయికి రావాలి. అంతా కలిసి ఐక్యంగా ఉండేందుకు అవగాహన పెంచుకోవడమే కాకుండా, సమస్యలపై పోరాడే శక్తి ఉందని నిరూపించాలి. ఈ మహాసభలు అలాంటి ఉత్సాహాన్ని ఇస్తాయని సగటు మహిళకు ధైర్యం ఇచ్చేలా చేయాలి. ఎందుకంటే దేశ వ్యాప్తంగా అనేక అంశాలపై ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర ఐద్వాకు ఉంది. అసంఘటిత రంగంలో స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. అవన్నీ ప్రేరణగా ముందుకు సాగాల్సిన గురుతర బాధ్యత ఐద్వా మీద ఉంది. ఎందుకంటే సోషల్ మీడియా పెరిగిన తర్వాత మహిళల హక్కులు దుర్వినియోగం అవుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఐద్వా బాధ్యత తీసుకోవాలి. మహిళలను అశ్లీలంగా చూపే సినిమా సన్నివేశాలపై పోరాడాలి. సోషల్ మీడియాలో స్త్రీ వ్యక్తిత్వ హననం జరగకుండా నిలబడాలి. సమస్య ఏదైనా ఐద్వా పోరాడుతుందన్న సందేశం రావాలి. ఎందుకంటే వివిధ రంగాల్లో ఉన్న మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. తమ తరపున మాట్లాడే వాళ్లు లేక చాలా మంది మహిళలు ఒంటరిగా బాధపడుతున్నారు. అలాంటి వారికి ఐద్వా గొంతుక కావాలి. ఎంత పురోగతి సాధించినా మహిళలంటే సమాజంలో చిన్నచూపు ఉంది. ముఖ్యంగా కుటుంబ వ్యవస్థలో మార్పు రావాల్సిన అవరసం ఉంది. అలాగే నేడు కులాలు, మతాల పేర మనుషులను చీల్చుతున్నారు. అందులో మహిళలు ఎక్కువగా బలైపోతున్నారు. కనుక ప్రస్తుత పరిస్థితుల్లో ఐద్వా కృషి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది రైతు మహిళలు తుపాకీ చేతబట్టి పోరాడటమే గాకుండా, అలనాటి వర్గ పోరాటాల్లో ముందు నిలిచిన వీరనారి ఐలమ్మలను కన్న నేల ఇది. సమాజం విముక్తితోనే స్త్రీ విముక్తి ముడిబడి ఉందన్న లక్ష్యం రావాలి. మహిళను ఇంకా వంటిమనిషిగా, విలాసవస్తువుగా చూసే దౌర్భాగ్యం పోవాలంటే ఐద్వా పోరాటాలు మరింత పదునుదేలాలి. 33 శాతం మహిళ రాజకీయ రిజర్వేషన్లు హక్కుగా తక్షణం అమల్లోకి వచ్చేలా పోరాడాలి. పార్లమెంటులో మహిళల ప్రాతినిధ్యం, ప్రాధాన్యం పెరగాలి. అందుకోసం పోరాటం చేయాలి. కేవలం చదువుకున్న కార్పొరేట్ మహిళలకు అధికారం వస్తే సరికాదు...నిమ్న, బడుగు బలహీన వర్గాల మహిళల చేతికి అధికారం దక్కాలి. సామాజిక న్యాయ పోరాటంలోనూ మహిళల ఐక్యతను బలంగా చాటాలి. స్త్రీని వంటగదికి, సంతాన ఉత్పత్తికి, పురుషునికి సేవ చేసే సేవకురాలిగా పరిమితం చేయాలని చూస్తున్న ఈ సమాజంపై తిరుగుబాటు రావాలి. అభ్యుదయ ఆలోచనలతో ప్రజా ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉన్నదని గుర్తించి ఐద్వా విస్తృతంగా తన పరిధిని పెంచుకుని ప్రతి మహిళకు గొడుగు కావాలని ఆశిద్దాం.

# నేతాజీకి ప్రధాని ఘన నివాళి



**ధైర్యసాహసాలకు నేతాజీ నిదర్శనమని వ్యాఖ్య**

న్యూఢిల్లీ, జనవరి 23: స్వాతంత్య్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం నివాళులు అర్పించారు. భయమెరుగని నాయకత్వానికి, అచంచల దేశభక్తికి నేతాజీ ప్రతీక అని కొనియాడారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ధైర్యసాహసాలు, పట్టుదలకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రతీక అని, దేశానికి ఆయన సేవలు అనితరసాధ్యమని ప్రధాని మోదీ ప్రశంసించారు. ఆయన జయంతిని యావత్ దేశం పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటోందని అన్నారు. అచంచల దేశభక్తికి, భయ-ంమే తెలియని నాయకత్వ పటిమకు అసలైన ప్రతీకగా నిలిచే నేతాజీ రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ్ దివస్‌గా కేంద్ర ప్రభుత్వం 2021లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి ఏడాది కేంద్ర ప్రభుత్వం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహాన్ని కూడా ఆవిష్కరించింది. ఇక 2023లో అండమాన్, నికోబార్ దీప సముదాయంలోని 21 ద్వీపాలకు పరమ్ వీర్ చక్ర అవార్డు గ్రహీతల పేర్లను ఖరారు చేసింది. ఇదిలావుంటే దశవ్యాప్తంగా నేతాజీకి ప్రజలు నివాళి అర్పించారు. ఆ మహానుభావుడి ధైర్యసాహసాలను గుర్తు చేసుకున్నారు. ఇకపోతే బ్రెజిల్ అధ్యక్షుడు లుల డ సిల్వాకు స్వాగతం పలకడానికి ఎదురు చూస్తున్నానని ప్రధాని మోదీ పేర్కొన్నారు. వచ్చే నెలలో లుల భారత్‌లో పర్యటించనున్న నేపథ్యంలో మోదీ ఆయనతో మాట్లాడారు. రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలపై ముచ్చటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యం సుదృఢంగా సాగుతోందని, వచ్చే ఏడాది నూతన శిఖరాలను అధిరోహిస్తుందంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. రెండు దేశాలూ ట్రంప్ టారిఫ్‌ల బారిన పడడంతో ఈ పర్యటనకు ప్రాధాన్యం ఏర్పడింది.




## అమెరికా మరో సంచలన నిర్ణయం

**డబ్ల్యూహెచ్‌వో నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటన**

**వాషింగ్టన్, జనవరి 23:** అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అనేక విషయాల్లో దూకుడుగా వ్యవహరిస్తున్న ట్రంప్ సర్కార్ ఇప్పుడు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌వోనుంచి అధికారికంగా వైదొలిగింది.రెండోసారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలు సందర్భాల్లో ఆ సంస్థ నుంచి వైదొలుగుతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా అగ్రరాజ్యం తన నిర్ణయాన్ని ప్రకటించడం గమనార్హం. కొవిడ్ మహమ్మారిని అదుపు చేయడంలో, సంస్కరణలను అమలుచేయడంలో డబ్ల్యూహెచ్‌వో విఫలమైందని అమెరికా ఆరోగ్య, మానవ సేవల విభాగం తెలిపింది. ఇకపై డబ్ల్యూహెచ్‌వోకు అమెరికా నుంచి వచ్చే అన్నిరకాల నిధులు నిలిపివేస్తున్నామని.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాని అన్ని కార్యాలయాల నుంచి యూఎస్ సిబ్బందిని వెనక్కి పిలిపించినట్లు వెల్లడించింది. ఈ సంస్థకు సంబంధించిన సాంకేతిక కమిటీలు, వర్కింగ్ గ్రూపుల నుంచి కూడా తప్పుకుంటున్నట్లు తెలిపింది. అయితే ఇకనుంచి పరిమిత పరిధి మేరకు డబ్ల్యూహెచ్‌వోతో కలిసి పనిచేయనున్నట్లు యూఎస్ ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. అయితే డబ్ల్యూహెచ్‌వో నుంచి అగ్రరాజ్యం వైదొలిగే సమయానికి అమెరికా దానికి 260 మిలియన్ డాలర్ల (రూ.2,382 కోట్లు) బకాయిలను చెల్లించాల్సి ఉందని బ్లూమ్‌బెర్గ్ నివేదికలు వెల్లడించాయి. ఈ విషయంపై డబ్ల్యూహెచ్‌వో అధికారులు మాట్లాడుతూ.. సంస్థ నుంచి తప్పుకుంటున్నట్లు అమెరికా వెల్లడించగానే సరిపోదని.. సంస్థకు బకాయిపడిన 260 మిలియన్ డాలర్లను చెల్లించేవరకు డబ్ల్యూహెచ్‌వో నుంచి యూఎస్ ఉపసంహరణ పూర్తి కాదన్నారు. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెల్లించాల్సిన బకాయిలపై అమెరికా అధికారిక వర్గాలు స్పందిస్తూ.. సంస్థ నుంచి వైదొలగడానికి ముందు బకాయిలను పూర్తిగా చెల్లించాలనే చట్టబద్ధమైన నియమమేమీ లేదన్నారు. దీంతో ఇక్కడ ఘర్షణ తప్పేట్లు లేదు.

## మళ్లీ భగ్గుమన్న బంగారం

**ఒక్కరోజులోనే ఐదు వేలు పెరిగిన రేటు**



**న్యూఢిల్లీ, జనవరి 23:** తగ్గినట్లే తగ్గిన బంగారం ధర మళ్లీ పెరిగింది. రోజురోజుకూ కొత్త గరిష్టాలకు ధరలు ఎగబాకుతున్నాయి. గ్రీన్‌లాండ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వరం మారిన వేళ తగ్గుముఖం పట్టిన పసిడి ధర మళ్లీ పైకెగిసింది. డెన్మార్క్ అధీనంలోని ద్వీపాన్ని బలప్రయోగం ద్వారా స్వాధీనం చేసుకోబోమని ట్రంప్ ప్రకటించడంతో.. గురువారం బంగారంలో లాభాల స్వీకరణ కనిపించింది. అయితే, అది ఒక్క రోజుకే పరిమితమైంది. ఇరాన్ చుట్టూ అమెరికా బలగాలు మోహరించడంతో మరోసారి అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించి మదుపర్లు బంగారం వైపు పెట్టుబడులను మళ్లిస్తున్నారు. బంగారానికి పెరిగిన డిమాండ్ కారణంగా మళ్లీ దీని ధర పెరిగింది. అంతర్జాతీయ విపణిలో బంగారం ధర ఔన్సు 5 వేల డాలర్లకు చేరువైంది. ప్రస్తుతం 4,945 డాలర్ల వద్ద కొనసాగుతోంది. దీన్ని అనుసరించి దేశీయంగా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి పసిడి రూ.1,59,954 పలుకుతోంది. గురువారంతో పోలిస్తే ఒక్క రోజులోనే పసిడి రూ.5వేలు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.41 లక్షలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో వెండి ఔన్సు 98 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.3.25 లక్షలుగా ఉందని బులియన్ వర్గాలు పేర్కొంటున్నాయి.




## గణతంత్ర దినోత్సవ వేళ బాంబు బెదిరింపు

- **రిపబ్లిక్ డే రోజున భారత్‌లో దాడులకు స్కెచ్**
- **పంజాబ్ గ్యాంగ్‌స్టర్లు, పాక్ ఉగ్రసంస్థల కుట్ర..**
- **నిఘా వర్గాల హెచ్చరికలు**

**న్యూఢిల్లీ, జనవరి 23:** గణతంత్ర దినోత్సవానికి ముందు దేశ వ్యాప్తంగా భద్రతా దళాలు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉత్తర్‌ప్రదేశ్ నొయిడాలోని శివనాడార్ పాఠశాల సహా గుజరాత్ అహ్మదాబాద్‌లోని సెయింట్ కబీర్, సెయింట్ జేవియార్ పాఠశాలలకు బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ వచ్చాయి. ఈ విషయమై వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ముమ్మర తనిఖీలు చేపట్టారు. పాఠశాల నిర్వాహకులు, తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో పాటు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇంటికి పంపించారు. పాఠశాలల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్‌లు క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టాయి. అయితే ప్రాథమిక తనిఖీల అనంతరం ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదని అధికారులు తెలిపారు. ఇటీవల ఇలాంటి బెదిరింపు కాల్స్ ఎక్కువ అవుతున్నాయని, సంఘ విద్రోహులు సహా కొంతమంది ఆకతాయిలే ఇలాంటి కాల్స్ చేసి బెదిరిస్తున్నారన్నారు. సదరు బెదిరింపు కాల్, ఇ-మెయిల్ ఎక్కడ నుంచి వచ్చాయన్న విషయాన్ని తెలుసుకునే దిశగా ఐటీ అధికారులు దర్యాప్తు సాగిస్తున్నారు.

## భారత్‌కు మరో పారిశ్రామిక రివల్యూషన్ సెంటర్




**ఢిల్లీ, జనవరి 23:** కొత్తగా మరో ఐదు నాలుగో పారిశ్రామిక విప్లవ సెంటర్లను ఏర్పాటు చేయాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్ల్యూ ఈఎఫ్) నిర్ణయించింది. వీటిలో ఒకదాన్ని భారత్‌లో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఇప్పటికే ముంబై, తెలంగాణల్లో రెండు సెంటర్లు ఉండగా.. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో మరో సెంటర్ ఏర్పాటు చేయాలని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. భారత్‌తోపాటు ఫ్రాన్స్, యూకే, యూఏఈలో ఈ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. 2017లో నాలుగో పారిశ్రామిక విప్లవం నెట్‌వర్క్‌ను డబ్ల్యూఈఎఫ్ లాంచ్ చేసింది. ప్రభుత్వాలు, ప్రైవేటు రంగం, నిపుణులు అందరూ కలిసి వేగంగా ఎదుగుతున్న టెక్నాలజీలు సామాజిక మేలు కోసం ఉపయోగపడేలా చేయడమే వీటి ప్రధానోద్దేశ్యం. స్థానిక ప్రభుత్వాలు, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేస్తూ అందరికీ ఉపయోగపడే పాలసీ ఫ్రేమ్‌వర్క్‌లను తయారు చేయడంలో ఈ సెంటర్లు కీలకపాత్ర పోషిస్తాయి.

## అమెరికాలో 5 ఏళ్ల బాలుడి అరెస్ట్



**హైదరాబాద్, జనవరి 23:** అమెరికాలో ఐదేళ్ల బాలుడిని ఇమ్మిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకోవడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. మిన్నసోటా రాష్ట్రంలో ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసీఈ) ఏజెంట్లు ఈ చర్యకు పాల్పడగా, ఈ ఘటనపై రాజకీయంగా పెద్ద దుమారం రేగింది. బాలుడిని 'ఎర'గా వాడుకున్నారని పాఠశాల అధికారులు ఆరోపిస్తుండగా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ఈ ఆరోపణలను ఖండించింది. ఈ ఘటనపై అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇండియా టుడే' కథనం ప్రకారం "లియామ్ రామోస్ ఇంకా పసివాడు. అతడిని ఐస్ ఏజెంట్లు ఎరగా వాడటం దారుణం. ఇది నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది" అని ఆమె అన్నారు. అయితే, ఈ ఆపరేషన్‌ను ప్రస్తుత ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమర్థించారు. చట్టాన్ని అమలు చేస్తున్న అధికారులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు. మంగళవారం కొలంబియా హైట్స్‌లో 5 ఏళ్ల లియామ్ రామోస్, అతడి తండ్రి ఏడ్రియన్ ఏరియాస్‌ను వారి ఇంటి వద్ద ఐస్ ఏజెంట్లు అదుపులోకి తీసుకున్నారు. ఏజెంట్లు బాలుడి చేత ఇంటి తలుపు తట్టించి, లోపల ఎవరైనా ఉన్నారేమోనని చూశారని, ఇది బాలుడిని ఎరగా వాడటమేనని స్కూల్ సూపరింటెండెంట్ జెనా స్టెన్‌విక్ ఆరోపించారు. కానీ, బాలుడి తండ్రి పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ సమయంలో బాలుడి భద్రత కోసమే తమ అధికారులు అతడితో ఉన్నారని డీహెచ్ఎస్ వాదిస్తోంది. ప్రస్తుతం తండ్రీకొడుకులిద్దరినీ టెక్సాస్‌లోని డిటెన్షన్ సెంటర్‌కు తరలించారు. ఆశ్రయం కోసం చేసుకున్న దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నప్పటికీ వారిని అదుపులోకి తీసుకున్నారని కుటుంబ న్యాయవాది తెలిపారు. గత రెండు వారాల్లో ఈ స్కూల్ డిస్ట్రిక్ట్ నుంచి ఐస్ ఏజెంట్ల చేతికి చిక్కిన నాలుగో విద్యార్థి లియామ్ కావడం గమనార్హం.



# కల్తీ నెయ్యి కేసులో సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు

**మొత్తం 36మంది నిందితుల పేర్లు నమోదు**

**నిందితుల్లో 12మంది టీటీడీ ఉద్యోగులు**

**అమరావతి, జనవరి 23:** తిరుమల శ్రీవారి ప్రసాదమైన లడ్డూ తయారీలో ఉపయోగించిన కల్తీ నెయ్యి కేసులో సీబీఐ ఆధ్వర్యంలోని స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్తుది ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది. ఈ కేసులో 2019 నుంచి 2024 వరకు జరిగిన అవినీతి, కల్తీపై దర్యాప్తు చేపట్టిన సిట్.. మొత్తం 36 మందిని నిందితులుగా చేర్చింది. వీరిలో 12 మంది తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఉద్యోగులూ ఉన్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ.సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్న కూడా ఉన్నారు. ఇంకా 11 మంది టీటీడీ ఉద్యోగులను నిందితులుగా చేర్చడానికి టీటీడీ ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. ఎవరెవరికి ఎంత కమిషన్లు వెళ్లాయనే సమాచారంతో పాటు లావాదేవీల వివరాలనూ సిట్ సేకరించినట్టు తెలుస్తోంది. నిబంధనలు మార్చడం వెనుక ఎవరున్నారనే అంశాలపైనా ఛార్జ్‌షీట్‌లో సిట్ పేర్కొన్నట్టు సమాచారం.దర్యాప్తులో వెల్లడైన వివరాల ప్రకారం.. 2019 నుంచి 2024 వరకు లడ్డూ తయారీకి రూ.235 కోట్ల విలువైన 60 లక్షల కిలోల కల్తీ నెయ్యిని ఉపయోగించారని సిట్.. నిగ్గు తేల్చినట్టు ప్రచారం జరుగుతోంది. నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ తమిళనాడులోని ఏఆర్ డెయిరీకి ఇచ్చినప్పటికీ, సబ్ కాంట్రాక్ట్ తీసుకున్న ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా డెయిరీ కీలక పాత్ర పోషించిందని సిట్ తన దర్యాప్తులో వెల్లడించింది. భోలేబాబా డెయిరీ యజమానులు కీలక సూత్రధారులుగా వ్యవహరించినట్టు సిట్ నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.భోలేబాబా డెయిరీలో అసలు పాలు, నెయ్యి ఉత్పత్తి లేకపోయినా.. టీటీడీ అధికారులు నెయ్యి నాణ్యత బాగుందని నివేదికలు ఇచ్చారని.. తిరుమలకు వచ్చిన ట్యాంకర్లలో నెయ్యి నాణ్యతను సరిగా పరీక్షించలేదని సిట్ తేల్చింది. ఫలితంగా శ్రీవారి ప్రసాదం లడ్డూ నాణ్యత దెబ్బతిన్నదని.. అప్పట్లో భక్తులు దీనిపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదని సిట్ పేర్కొంది.

### అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో

# కేంద్రం తాత్సారం: షర్మిల



**అమరావతి:** కేంద్ర ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. ఏపీకి ఆర్థికసాయం చేయడంలో, అమరావతికి రాజధాని హోదా కల్పించడంలో కేంద్రం తాత్సారం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రానికి ఎంతో అన్యాయం జరుగుతోందని అన్నారు. కేంద్రాన్ని అభ్యర్థించడం కంటే... కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిం చుకోవడమే బెటర్ అని చెప్పారు.కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రావడం లేదని షర్మిల అన్నారు. ఇలాంటి సమయంలో ప్రధాని మోదీకి మద్దతుగా నిలవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. రాష్ట్రానికి పూర్తిగా అన్యా యం జరగక ముందే కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలని సూచించారు.పేద ప్రజల ఉపాధిని నిర్వీర్యం చేసే జాతీయ ఉపాధి హామీ కొత్త చట్టానికి మద్దతు ఇవ్వడం దారుణమని అన్నారు. కొత్త చట్టంతో రాష్ట్రాలపై పెను ఆర్థిక భారం పడుతుందని చెప్పారు.

# నేటి నుంచి విశాఖ ఉత్సవ్

**విశాఖపట్టణం, జనవరి 23:** అట్టహాసంగా తొమ్మిది రోజులు నిర్వహించ తలపెట్టిన విశాఖ ఉత్సవ్ శనివారం నుంచి ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఇటీవల హోంమంత్రి లోగోను ఆవిష్కరించారు.విశాఖ ఉత్సవ్‌కు పది లక్షల మంది వస్తారని పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి వెల్లడించారు. వారి కోసం ఏ కార్యక్రమాలు నిర్వహిస్తున్నదీ ఆఫ్‌లైన్ ప్రచారం ఇప్పటివరకూ చేపట్టలేదు. కనీసం మీడియాకు కూడా వివరాలు చెప్పలేదు. ఉత్సవాల ప్రారంభానికి ఇంకా 24 గంటలే సమయం ఉంది. ఈ ఈవెంట్ నిర్వహణ బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన ఓ మీడియాకు అప్పగించారు. పర్యాటక శాఖ అధికారుల పాత్ర నామమాత్రంగా మారింది. ఈవెంట్ నిర్వాహకులను గట్టిగా అడిగే అవకాశం లేదు. అంతా విజయవాడ అధికారులే చూసుకుంటున్నారని, తమకు ఏమీ తెలియదనే చెబుతున్నారు. బీచ్‌లో విద్యుద్దీప కాంతులతో ఫుడ్ స్టాళ్లు, సినీ గాయకులతో పాటలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక కళాకారులతో కార్యక్రమాలు అని ప్రకటించినా, ఏ కళలు ప్రదర్శిస్తారో పెదవి విప్పడం లేదు.

# వనజ గ్రామంలో విషాద ఘటన

**ఆర్థిక సమస్యలతో కుటుంబం ఆత్మహత్య**

**పార్వతీపురం, జనవరి 23:** జయ్యమ్మవలస మండలం వనజ గ్రామంలో ఘోర విషాదం చోటు చేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం కలకలం రేపింది. గ్రామస్తులు అందించిన సమాచారం ప్రకారం మీనక మధు (35), ఆయన భార్య సత్యవతి (30), వారి కుమార్తె ఆయోస (6), నాలుగు నెలల పసికందు మోష మృతి చెందారు. చిన్నారుల అమాయక ముఖాలు, తల్లిదండ్రుల నిర్జీవ దేహాలు ఒకే ఇంట్లో కనిపించడంతో అక్కడికి చేరుకున్నవారందరూ కన్నీటి పర్యంతమయ్యారు. ఈ ఘటనకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అయితే కుటుంబం ఎదుర్కొన్న ఆర్థిక, వ్యక్తిగత ఒత్తిళ్లు కారణమై ఉండవచ్చని గ్రామస్తులు భావిస్తున్నారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో వనజ గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. పసి పిల్లల భవిష్యత్తు ఇలా ముగిసిపోవడం తట్టుకోలేకపోతున్నాం అంటూ గ్రామస్తులు కన్నీటితో వాపోయారు. పరస్పర సహకారం, మానవీయ సంభాషణలు లేకపోతే ఒంటరితనం ఎంతటి ఘోరాలకు దారి తీస్తుందో ఈ ఘటన మరోసారి గుర్తు చేస్తుంది. ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఈ ఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి తగిన న్యాయం, సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ముగిసిన దావోస్ పర్యటన

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో దాదాపు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. తన పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్ మొత్తం 45 కీలక సమావేశాల్లో పాల్గొన్నారు. ఆర్ఎంజెడ్ తో పాటు బ్లాక్‌స్టోన్, బ్రూక్‌ఫీల్డ్, వెస్టాస్, జెరా వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో భేటీ అయి, ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగింది.

**థాంక్యూ పవన్ అన్న అంటూ ఆప్యాయంగా కృతజ్ఞతలు తెలియజేసిన లోకేశ్**

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.లోకేశ్ అందిస్తున్న సేవలను కొనియాడుతూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టగా, అందుకు లోకేశ్ వినమ్రంగా స్పందించి ధన్యవాదాలు తెలియజేశారు.ఇవాళ మంత్రి లోకేశ్ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పవన్ కల్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర విద్యా వ్యవస్థలో భావి తరాల ప్రయోజనాలకు అనుగుణంగా మార్పులు తీసుకురావడంలో లోకేశ్ గారు ముందున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య సుహృద్భావ వాతావరణం కల్పిస్తూ, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలో ఐటీ సంస్థల స్థాపనకు కృషి చేస్తూ, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలకు సేవ చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు ఆయనకు భగవంతుడు మరింత శక్తిని, సుఖసంతోషాలను అందించాలని ప్రార్థిస్తున్నాను అని పవన్ పేర్కొన్నారు.పవన్ కల్యాణ్ శుభాకాంక్షలపై నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు.మీ ఆత్మీయ శుభాకాంక్షలకు, ప్రోత్సాహానికి చాలా ధన్యవాదాలు పవన్ అన్న. మీ ప్రోత్సాహకర మాటలు నా సంకల్పానికి మరింత బలాన్నిచ్చాయి.



అర్థవంతమైన విద్యా సంస్కరణలు, బలమైన పారిశ్రామిక వాతావరణం, మన యువతకు మెరుగైన అవకాశాల కోసం నా కృషిని కొనసాగిస్తాను. మీ ఆశీస్సులు, మార్గనిర్దేశానికి నా కృతజ్ఞతలు అని తన పోస్టులో పేర్కొన్నారు

# దావోస్ లో టైమ్ 100 ఇంపాక్ట్ డిన్నర్

**చంద్రబాబుకు ప్రశంసలు తెలిపిన స్మృతి ఇరానీ**

**భవిష్యత్ పాలన, టెక్నాలజీ, ఆవిష్కరణలపై కీలక చర్చ**

**వికసిత భారత్ లక్ష్య సాధనే ధ్యేయంగా అభిప్రాయాలు**

**కార్యాచరణ ముఖ్యమన్న మాజీ కేంద్ర మంత్రి**





**దావోస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి దావోస్ లో 'టైమ్ 100 ఇంపాక్ట్ డిన్నర్'కు హాజరవడం సంతోషంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి స్మృతి ఇరానీ తెలిపారు. మంగళవారం నాడు జరిగిన ఈ కార్యక్రమంపై ఆమె సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భవిష్యత్తుకు తగ్గ పాలన, సాంకేతికత ఆధారిత పరిష్కారాలు, ఆవిష్కరణల వ్యవస్థల ద్వారా భారతదేశ తదుపరి దశ అభివృద్ధిని ఎలా తీర్చిదిద్దాలనే అంశంపై ఈ డిన్నర్‌లో ప్రధానంగా చర్చ జరిగిందని ఆమె పేర్కొన్నారు. డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నుంచి మొదలుకొని భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడం వరకు అనేక ముఖ్యమైన విషయాలు ప్రస్తావనకు వచ్చినట్లు స్మృతి ఇరానీ వివరించారు. విధానపరమైన దార్శనికతకు, క్షేత్రస్థాయిలో కార్యాచరణ సామర్థ్యాన్ని జోడించడం ఎంత ముఖ్యమో ఈ చర్చ నొక్కి చెప్పిందన్నారు. "వికసిత భారత్ లక్ష్యం వైపు మనం అడుగులు వేస్తున్నప్పుడు, దేశ పోటీతత్వం కొన్ని కీలక అంశాలపై ఆధారపడి ఉంటుంది. విశ్వాసంతో సాంకేతికతను, సమ్మిళితత్వంతో ఆవిష్కరణలను, సంస్థాగత బలంతో ఆశయాలను ఏకీకృతం చేయగలగాలి" అని స్మృతి ఇరానీ తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. ఈ చర్చ భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో విధాన రూపకల్పన, అమలు ప్రాముఖ్యతను తెలియజేసిందని ఆమె పేర్కొన్నారు.

# రాయలసీమకు జలకళ

**హంద్రీనీవా ప్రాజెక్టులో సరికొత్త రికార్డు..**

**సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతల వెల్లువ!**



ముప్పై ఏళ్ల రాయలసీమ కలలను సాకారం చేస్తూ హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ద్వారా రికార్డు స్థాయిలో నీటిని విడుదల చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గత 190 రోజుల్లోనే ఏకంగా 40 టీఎంసీల నీటిని సీమ గడ్డకు చేర్చి కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ అద్భుతమైన మైలురాయిని చేరుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చూపిన చొరవ, పట్టుదల మరువలేనివని మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు కొనియాడారు. నీటి విడుదలలో గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వేగంగా పనులు పూర్తి చేయడంపై వారు సీఎంకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ భారీ విజయం వెనుక ఇంజనీరింగ్ అద్భుతం దాగి ఉందని మంత్రులు వివరించారు. 2014-19 మధ్య కాలంలో కేవలం 6 పంపులు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 100 రోజుల్లోనే ఆ సంఖ్యను 12 పంపుల గరిష్ట సామర్థ్యానికి పెంచడం విశేషం. పంపుల సామర్థ్యం రెట్టింపు కావడంతో నీటి ప్రవాహం గణనీయంగా పెరిగిందని, దీనివల్ల కరువు పీడిత ప్రాంతాలకు సకాలంలో సాగునీరు, తాగునీరు అందుతోందని వారు స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా పనిచేస్తే అసాధ్యం అనుకున్న పనులను కూడా సుసాధ్యం చేయవచ్చని ఈ ప్రాజెక్టు నిరూపించిందని వారు పేర్కొన్నారు. సీమ రైతాంగ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇప్పటివరకు సాధించిన ఫలితాలతో సంతృప్తి పడకుండా, లక్ష్యాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రానున్న మార్చి నెల నాటికి హంద్రీనీవా ద్వారా మొత్తం 50 టీఎంసీల నీటిని విడుదల చేయాలనే బృహత్తర లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తక్షణమే చర్యలు చేపట్టాలని, పనుల్లో ఎక్కడా జాప్యం జరగకుండా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. దీనివల్ల వేసవి కాలంలో కూడా రాయలసీమలో నీటి ఎద్దడి లేకుండా చూడవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. హంద్రీనీవా విస్తరణ పనుల పట్ల ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ సీమ ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. గతంలో పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడమే కాకుండా, ప్రాజెక్టు పూర్తి సామర్థ్యాన్ని వినియోగంలోకి తేవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 40 టీఎంసీల నీటి విడుదల అనేది కేవలం ఆరంభం మాత్రమేనని, సీమను సస్యశ్యామలం చేసే వరకు విశ్రమించేది లేదని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. ఆధునిక సాంకేతికతను జోడించి ప్రాజెక్టు నిర్వహణను మరింత మెరుగుపరుస్తామని, తద్వారా రాయలసీమ దశ దిశ మారుతుందని వారు ఆకాంక్షించారు.

**2027 గోదావరి పుష్కరాలపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష**

2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. దేశ, విదేశాల నుంచి సుమారు 10 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్న నేపథ్యంలో, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు 12 రోజుల పాటు ఈ పుష్కరాలు జరగనున్నాయి. గోదావరి నది ప్రవహించే పోలవరం, ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. భక్తుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న 234 ఘాట్లతో పాటు కొత్తగా మరో 139 ఘాట్లను నిర్మించాలని నిర్ణయించారు. దీనితో మొత్తం 373 ఘాట్లను నదీ తీరం వెంబడి సుమారు 9918 మీటర్ల పొడవున అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.సమీక్షకు ముందు ముఖ్యమంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. తన హయాంలో మూడోసారి గోదావరి పుష్కరాలు నిర్వహించే అవకాశం రావడం తన అదృష్టమని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఈ ఉన్నతస్థాయి సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనిత, నారాయణ, నిమ్మల రామానాయుడు, వాసంశెట్టి సుభాష్, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్ రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంపీ మిథున్ రెడ్డి విచారణ

**7 గంటల పాటు ప్రశ్నించిన ఈడీ అధికారులు**

**కోర్టు ఆదేశాల వల్ల వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసిన ఎంపీ**

**హైదరాబాద్ :** ఏపీ మద్యం కుంభకోణం (ఏపీ లిక్కర్ స్కామ్) కేసులో దర్యాప్తు మరింత వేగవంతమైంది. ఈ కేసులో భాగంగా వైసీపీ రాజంపేట ఎంపీ పి.వి. మిథున్ రెడ్డి శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయంలో ఆయనను అధికారులు సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘంగా ప్రశ్నించి, కీలక వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో చోటుచేసుకున్న అక్రమాలు, నిధుల మళ్లింపు ఆరోపణలపై ఈడీ మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గతంలోనే మిథున్ రెడ్డికి సమన్లు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. మద్యం విధాన రూపకల్పన, డిస్టిలరీలతో సంబంధాలు, నిధుల లావాదేవీల వంటి పలు కీలక అంశాలపై అధికారులు ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. విచారణ ముగిసిన అనంతరం బయటకు వచ్చిన మిథున్ రెడ్డి మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. ఈ కేసుకు సంబంధించి కోర్టు ఆదేశాలు ఉన్నందున తాను ఎలాంటి వివరాలు వెల్లడించలేనని స్పష్టం చేసి, అక్కడి నుంచి నేరుగా తన నివాసానికి వెళ్లిపోయారు. గతంలో ఏపీ పోలీస్ సిట్ (సిట్) ఇదే కేసులో మిథున్ రెడ్డిని ఏ5 నిందితుడిగా చేర్చి అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డిని గురువారం దాదాపు ఏడు గంటల పాటు విచారించిన మరుసటి రోజే మిథున్ రెడ్డిని విచారించడం ప్రాధాన్యత సంతరించుకుంది.



విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఆధారంగా లభించిన సమాచారంతోనే ఈడీ దర్యాప్తును ముందుకు తీసుకెళుతున్నట్లు తెలుస్తోంది. ఈ వరుస విచారణలతో కేసులో మరిన్ని కీలక వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, మరికొందరు ప్రముఖులకు కూడా సమన్లు జారీ చేసే అవకాశం ఉందని దర్యాప్తు వర్గాలు భావిస్తున్నాయి.

# మేడారం జాతరకు ప్రత్యేక ట్రైను లు నడపాలి.

● దేవులపల్లి రాఘవేందర్ "కన్వీనర్ " ● తెలంగాణ రైల్వే JAC




**కాజీపేట జనవరి23( సమయం న్యూస్). :** ఈ నెల జనవరి 28, 29, 30, 31 వ, తేదీలో మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర ను పురస్కరించుకొని సౌత్ సెంట్రల్ రైల్వే మేడారం స్పెషల్ రైళ్లను నడిపించడం పట్ల తెలంగాణ రైల్వే జీూజ ఆధ్వర్యంలో నేడు కాజిపేట్ రైల్వే మిక్సడ్ హైస్కూల్ మునివేయబడిన రైల్వే ఇంగ్లీష్ మీడియా హై స్కూల్ ఆవరణలో మధ్యాహ్నం ప్రెస్మీట్ ఏర్పాటు చేసి ప్రతీ రెండు సంవత్సరాలకొకసారి ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఆసియా ఖండం లోనే కొన్ని వందల సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం శ్రీ సమ్మక్క సారమ్మ జాతర పండుగకు జాతీయ హోదా ఇవ్వాలని అదే విదంగా... సంక్రాతి పడుంగకు ఆంధ్రకు ఏవిదంగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారో అదేవిదంగా రెండేళ్ళకొక్కసారి వస్తున్న మహా మేడారం సమ్మక్క సారమ్మ జాతరకు స్పెషల్ రైళ్లను నడిపించాలని తెలంగాణ రైల్వే జీూజ గతంలోను మరియు ప్రస్తుతం డిమాండ్ చేస్తూనే ఉందని! అదేవిదంగా ఇప్పుడు వేసిన 10 ప్రత్యేక రైళ్ల తో పాటు తెలుగు వారైన తెలంగాణ ప్రాంతం వారు మహారాష్ట్ర సోలాపూర్, భివండి ప్రాంతం లో స్థిరపడ్డ వారికోసం ఈ జాతర సందర్భంగా కొన్ని ఆ ప్రాంతం నుండి కూడా ప్రత్యేక రైళ్లను నడిపించాలని, ఆ ప్రాంత రైల్వే జోన్ అధికారులతో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు మాట్లాడి ప్రత్యేక రైళ్లను నడిపేవిదంగా చొరవ తీసుకోవాలని ఆశిస్తూ తెలంగాణ ప్రాంతంలో జాతర సందర్భంగా ప్రత్యేక రైళ్లను నడుపుతున్న సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ధన్యవాదములు తెలియజేస్తూ... తెలంగాణ రైల్వే జీూజ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ ప్రెస్మీట్ తెలంగాణ రైల్వే జీూజ కన్వీనర్ : దేవులపల్లి రాఘవేందర్ అధ్యక్షుతన జరుగగా రైల్వే JAC చైర్మన్ కోంద్ర నర్సింగారావు గారు ప్రెస్మీట్ లో మాట్లాడారు... ఈ కార్యక్రమం లో ూజ= ూదీజ అసోసియేషన్ సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ : అనుముల సంతోష్ కుమార్, రైల్వే జీూజ కో, కన్వీనర్లు : గుట్టపు సుధాకర్ రావు, ూ. రమేష్, శ్రీనుబాబు, వైస్ చైర్మన్లు : వీ. మహేష్, దేవదాస్, వీరబాబు పాల్గొన్నారు. –దేవులపల్లి రాఘవేందర్ "కన్వీనర్ " తెలంగాణ రైల్వే JAC

# కలెక్టరేట్ లో ఓటరు ప్రతిజ్ఞ



**నారాయణ పేట జనవరి23( సమయం న్యూస్). :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నారాయణ పేట కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్, ఏవో శ్రీధర్ పాల్గొని జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు.

ఓటరు ప్రతిజ్ఞ: భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు ప్రతిజ్ఞ



**మహబూబాబాద్ జనవరి23( సమయం న్యూస్). :** ఈ నెల 25 వ తేదీన జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులు కలెక్టరేట్ అన్ని విభాగాల ఉద్యోగులతో కలిసి ఆయన ఓటరు ప్రతిజ్ఞ చేశారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం



**నిజామాబాద్, జనవరి 23,( సమయం న్యూస్).** ప్రజాస్వామ్యంలో ఎంతో విలువైన ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ అధ్యక్షత వహించగా, జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజ్, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 30 నాటికి ఇందిరమ్మ ఇండ్లను 100% గ్రౌండ్ చేయాలి

● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
● ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, జనవరి-23:( సమయం న్యూస్)** జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100% గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మార్క్ ఔట్ చేయని ఇందిరమ్మ ఇండ్ల పట్టణ ప్రాంతాలలో 1406, రూరల్ ప్రాంతాల్లో 967 పెండింగ్ ఉన్నాయని, మొత్తం జిల్లాలో 2373 ఇండ్లు పెండింగ్ లో ఉన్నాయని, జనవరి 30 నాటికి ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గు పోసి పనులు ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మార్క్ ఔట్ చేయని పక్షంలో వాటిని రద్దు చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించి త్వరగా బేస్మెంట్ వరకు పనులు జరిగేలా పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నరేగా క్రింద 90 రోజుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఇందిరమ్మ ఇండ్ల పనులు నరేగా క్రింద నమోదు అయ్యేలా సంబంధిత ఎంపీడీవో, ఇతర మండల అధికారులతో సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు స్వచ్ఛ భారత్ మిషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పెండింగ్ ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు పోసుకుంటే ఫిబ్రవరి నెలలో కనీసం 400 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుతాయని, జనవరి 30 వరకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ జరిగేలా చూడాలని అన్నారు.

రాబోయే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో మండలంలో వివిధ స్టేజీ లలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు మార్చి నాటికీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత



**ఖమ్మం, జనవరి 23: ( సమయం న్యూస్ ) :** –విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. స్తానిక 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి , శుక్రవారం ,ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోగాలతో అనేక ఇబ్బందులతో ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలతో సిబ్బంది ప్రేమ ఆప్యాయతలతో ప్రవర్తించాలని, మన ప్రవర్తనతో రోగి సగం బాధ నయం అవుతుందని అన్నారు. ఆసుపత్రి పరిసరాలలో పచ్చని మొక్కలు పెంచాలని, ఆసుపత్రి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వైద్య శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు అవసరమైన మేర కలెక్టర్, కమీషనర్ నుంచి నిధులు తీసుకొని ఆసుపత్రి చుట్టు పక్కల పరిశుభ్రత, పారిశుధ్యం పాటించాలని అన్నారు. ఆసుపత్రి అవసరాలకు అవసరమైతే ప్రజా ప్రతినిధులు, మంత్రుల నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సిబ్బంది ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్ నందు వైద్య సేవలు కోసం కేటాయించాలని, అవసరమైన నూతన పోస్టులు మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపితే సంబంధిత వాటిపై చర్చించి మంజూరు చేయిస్తాననిఅన్నారు. మంచి విద్య, వైద్య అవకాశాలతో ఖమ్మం ప్రశాంత నగరంగా అభివృద్ధి చెందాలని , విద్య, వైద్య రంగాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని అన్నారు. 2 వేల 200 ఇందిరమ్మ ఇళ్లను ఖమ్మం నగరంలో అర్హులైన పేదలకు ఇచ్చామని త్వరలో మరో 2 వేల 500 ఇండ్లు మంజూరుకి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వానికి వీలైనంత వరకు పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తుందని అన్నారు. 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తుందని, పేదలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. గతంలో తాన మంత్రిగా ఉన్నప్పుడు 6000 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశానని, వాటిలో పెండింగ్ నిర్మాణాలను కూడా పూర్తి చేసి, రోడ్డు విస్తరణ, ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో నిర్వాసితుల పేదలకు కేటాయించేలా చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మంలోనే మార్కెట్ వద్ద రోడ్డుపై నివసిస్తున్న 28 పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి రోడ్డు విస్తరణ చేశామని మంత్రి తెలిపారు. రోడ్డు విస్తరణలో ఎక్కడైనా భవనాలు కోల్పోతే వారికి పది రెట్లు పరిహారం అందిస్తామని అన్నారు. ప్రభుత్వ ఖాళీ స్థలాలలో గుడిసెలు వేద్దామని అధికారంలో ఉన్న నాయకులు ప్రయత్నించిన అధికారులు ఒప్పుకోవద్దని మంత్రి స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల 43 లక్షలతో నూతనంగా నిర్మించిన అర్బన్ హెల్త్ సెంటర్ ను నేడు మంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషం గా ఉందని అన్నారు. డివిజన్ ప్రజలకే కాకుండా చుట్టు పక్కల ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని అన్నారు. ప్రజలు ప్రతి చిన్న అవసరానికి ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి వెళ్లాల్సిన అవసరం లేదని, చిన్న, చిన్న జ్వరం కేసులు, రక్త పరీక్షలు వంటి సేవలు హెల్త్ సెంటర్ వద్ద తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. స్థానిక జనాభా పరిధిలో గర్భిణులకు సంబంధించి 100 శాతం ఏ.ఎన్.సి. చెకప్ ఇక్కడి నుంచి జరగాలని కలెక్టర్ ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ఏ.ఎన్.సి. చెక్ అప్ లతో పాటు ప్రసవాలు, కొత్తగా పుట్టిన శిశువులకు టీకాలు కూడా 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో జరిగేలా కృషి చేయాలని అన్నారు. వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని అన్నారు. మంత్రి సూచనలతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. నగరంలో అవసరమైన మేర నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రామారావు, స్థానిక కార్పొరేటర్ డి. జ్యోతి రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# ఇప్పటి వరకు ఆపరేషన్ స్మైల్-XII లో భాగంగా 106 మంది పిల్లల రక్షణ


- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా.IPS



**వికారాబాద్, జనవరి,23(సమయం న్యూస్) :**వికారాబాద్ జిల్లాలో బాలల రక్షణ మరియు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం చేపట్టిన "ఆపరేషన్ స్మైల్–XII" కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా పోలీస్ శాఖ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాయి. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ఇప్పటివరకు మొత్తం 106 మంది పిల్లలను రక్షించడం జరిగిందని, ఇందులో 90 మంది బాలురు, 16 మంది బాలికలు ఉన్నారని ఎస్పీ తెలిపారు. ముఖ్యంగా జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కుటుంబాలకు చెందిన పిల్లలను కూడా ఈ ఆపరేషన్ ద్వారా గుర్తించడం జరిగింది. ఇలా రక్షించిన వారిలో బీహార్ నుండి 05, రాజస్థాన్ నుండి 02, ఆంధ్రప్రదేశ్ నుండి 01, పశ్చిమ బెంగాల్ నుండి 01, జార్ఖండ్ నుండి 01 మరియు కర్ణాటక నుండి 01 చొప్పున పిల్లలు ఉన్నారు. వీరిని వారి తల్లిదండ్రుల చెంతకు లేదా సంరక్షణాలయాలకు చేర్చడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న ఇటుక బట్టీలు, బేకరీలు, హోటళ్లు మరియు ఇతర వాణిజ్య సముదాయాలలో తనిఖీలు నిర్వహించి, అక్కడ వెట్టిచాకిరి చేస్తున్న పిల్లలకు విముక్తి కల్పించారు. చదువుకోవాల్సిన వయసులో పిల్లలతో పనులు చేయించడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు అతిక్రమించి పిల్లలను పనిలో పెట్టుకున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ హెచ్చరించారు. ఈ క్రమంలో ఇప్పటివరకు బాధ్యులైన యజమానులపై మొత్తం 23 ఎఫ్.ఐ.ఆర్) లను నమోదు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. పిల్లల భవిష్యత్తు బడిలోనే ఉందని, వారి బాల్యాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా పిల్లలు పని చేస్తూ కనిపిస్తే లేదా బాలల హక్కులకు భంగం వాటిల్లే ఘటనలు దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# దేశం గర్వించదగ్గ మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్

● జిల్లా ఎస్పీ వినీత్ IPS



**నారాయణపేట, జనవరి,23(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్డులో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి వేడుకల్లో జిల్లా ఎస్పీ వినీత్ ఖూూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ...భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక భూమిక పోషించిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతీయులందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి నేతాజీ అని పేర్కొంటూ, ఆయన చూపిన మార్గంలో ప్రజలు నడవాలని, ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట సీఐ శివశంకర్, పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు, సుభాష్ రోడ్డుకు చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోనంగేరి హన్మంతు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజు, శ్యాంసుందర్ గౌడ్, బండి శివరాంరెడ్డి, సిద్ధి వెంకట రాములు, లక్ష్మీకాంత్, మోహన్, ప్రశాంత్ కుమార్, అనుపూర్ సునీల్ కుమార్, మన్నే జయప్రకాష్, బండి రాజు, హన్మంతు, గజ్జలి గిరన్న, సుభాష్ రోడ్డు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్.



**మెదక్ జనవరి 23( సమయం న్యూస్) :** కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికల విధులు నిర్వహించే ఆర్ ఓ ఏ ఆర్ ఓ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత ఆర్వో ఏఆర్వోలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆర్వో ఎ ర్వోలకు పలు కీలక సూచనలు మార్గదర్శకాలు చేశారు. ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలు చాలా కీలకమైనవని అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు నాలుగు మున్సిపాలిటీలు కలిసి. 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు ఒక ఆర కి మూడు పోలింగ్ కేంద్రాలు అప్పగించి నట్లు . ఆర్వో నోటిఫికేషన్ విడుదల అయిన వెంటనే నోటిఫికేషన్ తేదీ నుండి మూడు రోజులపాటు నామినేషన్లు తీసుకోవాలని నాలుగో రోజు స్క్రూటీని చేయాలని వ్యాలిడిటీ నామినేషన్లు డిస్పే చేయాలని నామినేషన్లు ఉపసంహరణ ఉంటుందన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి మున్సిపాలిటీ పరిధిలో ఓటర్ అయి ఉండాలన్నారు ప్రపోజర్ మాత్రం ఆ వార్డుకు సంబంధించిన ఓటర్ అయి ఉండాలని చెప్పారు. పోటీ దారుడు ఏ వార్డులోనైనా పోటీ చేయవచ్చని సూచించారు ఎన్నికల ముందు ఎన్నికల సామాగ్రి సేకరించడం ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్ సిద్ధం చేసుకోవడం టెండర్, చాలెంజ్ ఓట్స్, పి ఓ డైరీ అన్ని పత్రాలు నింపడం , పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్ కౌంటింగ్ ప్రక్రియ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ నియామకం, నియామక పత్రాలు అందించడం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్స్, ఆర్వో విఆర్వోలు పాల్గొన్నారు

# మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి

● ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ
● యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి



**నిజామాబాద్ జనవరి 23( సమయం న్యూస్).** మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే ఉన్నత అవకాశాలు దక్కుతాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు పి.సుదర్శన్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ అలీ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్) లోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం ఇంజనీరింగ్ విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ ఇనీషియేటివ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఔత్సాహిక ఇంజినీరింగ్ విద్యార్థులను ఎంపిక చేసి, వారికి నిష్ణాతులైన వారిచే నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలనే సదుద్దేశ్యంతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చొరవతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ సలహాదారులతో పాటు కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ మాట్లాడుతూ, వేగంగా విస్తరిస్తున్న ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం డిగ్రీలు ఉంటే సరిపోదని, పరిశ్రమల అవసరాలకు ఉపయోగపడేలా సాంకేతిక నైపుణ్యం పెంపొందించుకున్నప్పుడే యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా విద్యార్థులు కేవలం స్థానికంగానే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత అభ్యున్నతికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే సాంకేతిక విద్యాభివృద్ధికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఐ.టి.ఐలకు అనుసంధానంగా మార్కెట్ డిమాండ్ తో కూడిన ఆధునిక కోర్సులను ప్రవేశపెడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభించిందని గుర్తు చేశారు. గతంలో ఐటిఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సరైన ప్రోత్సాహం ఉండేది కాదని, కానీ ఇప్పుడు మన ప్రభుత్వం వారి కోసం ప్రత్యేకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక కోర్సులను ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కూడా హై-టెక్ నైపుణ్యాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో తక్షణమే ఉపాధి లభించేలా ప్రణాళికలు చేపడుతూ తగు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించుకుని ధృడ సంకల్పంతో ముందుకు సాగాలని సూచించారు. తాను కూడా బీ.టెక్ చేశానని, అయితే సివిల్ సర్వీసెస్ ను లక్ష్యంగా ఎంచుకుని ప్రణాళికాబద్ధంగా కృషి చేసి ఐ.ఏ.ఎస్ అయ్యానని అన్నారు. యువత తల్చుకుంటే ఏదైనా సాధించవచ్చని, కృషి, పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ అవసరం అని కలెక్టర్ ఉద్బోధించారు. విద్యార్థులు అనునిత్యం కొత్తకొత్త అంశాలను నేర్చుకోవడానికి ఆసక్తి చూపాలని, ఏ.ఐ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని గుర్తు చేశారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగి ఉండి, సరికొత్త ఆలోచనలతో సృజనాత్మకతను చాటితే ఎంతో ఉన్నత స్థాయికి చేరవచ్చని, ఇందుకు ఉబర్, జోమాటో సంస్థలే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, కాకతీయ, క్షత్రియ, విజయ రూరల్ ఇంజినీరింగ్ కళాశాలల నిర్వాహకులు రజనీకాంత్, అల్జాపూర్ శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటర్ ఓటు హక్కు వినియోగించుకోవాలి

● జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్



**హన్మకొండ: జనవరి 23( సమయం న్యూస్) :** ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్ గా తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు. ఈ నెల 25న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, సిబ్బందితో కలెక్టర్ స్నేహ శబరిష్, ఓటర్లతో దేశ పౌరులుగా మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతాం. కులం, మతం, జాతి, వర్గం, భాషాపరమైన ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తాం' అని ప్రతిజ్ఞ చేయించారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేసేందుకు, ఆయా ఎన్నికల్లో అత్యధిక ఓటర్లు ఓటును సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించేందుకు జాతీయ ఎన్నికల సంఘం 2011 నుంచి ప్రతి ఏటా జనవరి 25ను జాతీయ ఓటర్ల నిర్వహిస్తోందన్నారు. దినోత్సవాన్ని ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఆమోదయోగ్యమైన, ఎక్కువ మంది ఆదరణను పొందిన పాలకులను మన ప్రజాప్రతినిధులుగా ఎన్నుకునేందుకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత గురించి గతంలో ప్రజలకు చాలా తక్కువగా అవగాహన ఉండేదని, ప్రస్తుతం జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నందున ప్రతి పౌరుడు ఓటు విశిష్టతను తెలుసుకొనేందుకు అవకాశం కలిగిందన్నారు. ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ రవి, డిఆర్డీఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతర కు వెళ్ళే భక్తులకు రవాణా ఇబ్బందులు తలెత్తవద్దు.

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి జనవరి 23( సమయం న్యూస్) :** మేడారం జాతరకు వెళ్లే భక్తులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కాటారం నుండి మహా ముత్తారం వరకు, భూపాలపల్లి నుండి గొల్ల బుద్దారం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారుల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రహదారుల మరమ్మత్తులు, గుంతల పూడ్చివేత, రోడ్డు వెడల్పు, సైన్‌బోర్డుల ఏర్పాటు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కమలాపూర్‌లో జరుగనున్న మినీ మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అవసరమైన తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పారిశుధ్యం, పార్కింగ్ సౌకర్యాలు సమృద్ధిగా కల్పించాలని, భద్రతా చర్యలను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రవాణా నియంత్రణ, ట్రాఫిక్ మళ్లింపు ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. మినీ మేడారం ఆలయ పూజారులకు భవన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి రమేష్, తహసీల్దార్ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హజ్ కమిటీ ద్వారా యాత్రికులకు హజ్ శిక్షణ

**హైదరాబాద్ జనవరి23( సమయ్దం న్యూస్) :** హజ్ యాత్రికులకు మొదటి హజ్ శిక్షణ శిబిరం జనవరి 25-2026 (ఆదివారం) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు హైదరాబాద్‌లోని ఓల్డ్ మలక్‌పేటలోని న్యూ వాహెద్ నగర్‌లోని మూసారాంబాగ్‌లోని గోల్నాక న్యూ బ్రిడ్జి దగ్గర హైటెక్ గార్డెన్ ఫంక్షన్ హాల్ ఽ ా1 ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో జరగనుంది. ఈ హజ్ శిక్షణ శిబిరానికి మరిన్ని (4000) మంది హాజరు కావచ్చని భావిస్తున్నారు. మహమ్మద్ అజారుద్దీన్ సాహిబ్, గౌరవనీయులైన మైనారిటీల సంక్షేమం ఽ ప్రజా సంస్థల మంత్రి, తెలంగాణ ప్రభుత్వం మరియు జనబ్. సయ్యద్ గులాం అఫ్జల్ బియాబానీ సాహిబ్, గౌరవనీయులు, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ, సీనియర్ ప్రముఖులతో పాటు పైన పేర్కొన్న హజ్ శిక్షణా శిబిరాన్ని ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తారు మరియు ఇతర వీఐపీల గౌరవనీయులైన ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ అధికారులు పై కార్యక్రమానికి హాజరవుతారు.

# గనతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించాలి

● జిల్లా కలెక్టర్ కే. హైమావతి



**సిద్దిపేట జనవరి 23( సమయం న్యూస్) :** శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాల్ తో కలిసి ఈ నెల 26 వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిషనర్ పోలీస్ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కళ్ళకు కట్టేలా గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం, సహకార, వైద్య ఆరోగ్యం, పోలీస్, ఫైర్, ఆర్టీసీ, ఫారెస్ట్, విద్యుత్, హౌసింగ్ తదితర 12 శాఖల శకటాలు, చేనేత, ఎస్సీ, బీసీ, ఎస్టీ కార్పొరేషన్లు, సంక్షేమ శాఖ, బ్యాంకర్స్, ఇరిగేషన్, మార్కెటింగ్, లేబర్, మిషన్ భగీరథ, సాంఘిక సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ తదితర 15 శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి వచ్చే అతిథులకు, విద్యార్థులకు, ప్రజలకు, ఉద్యోగులకు అందరికీ ఇబ్బంది కలగకుండా షామియానా, త్రాగునీరు వసతి కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, తాత్కాలిక మూవబుల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను కమిషనర్ ఆఫ్ పోలీస్ తో కలిసి సందర్శించి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ముస్తాబు చేయడంపై పరిశీలించి పోలీస్ పరేడ్ నిర్వహణ, శకటాలు, సంస్కృతిక కార్యమాల ప్రదర్శన మరియు స్టాళ్లు, డయాస్ తదితర కు ఏర్పాట్ల సంభందించిన అధికారులకు తగాదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర నాగరాజమ్మ, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

● కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ జనవరి23( సమయం న్యూస్) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల విచారణను వేగవంతం చేసి, బాధితులకు త్వరితగతిన న్యాయం, పరిహారం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ' సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షత న నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిని సమీక్షిస్తు, కేసులు నమోదైన వెంటనే దర్యాప్తు ప్రక్రియను వేగవంతం చేయాలని, సకాలంలో ఛార్జిషీట్లు దాఖలు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. అట్రాసిటీ కేసుల్లో బాధితులకు ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారాన్ని ఎటువంటి జాప్యం లేకుండా, వెంటనే వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాధితులకు రక్షణ కల్పిస్తూ, వారికి భరోసా కల్పించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ పరంగా అట్రాసిటీ కేసుల్లో తీసుకుంటున్న చర్యలను వివరించారు. కేసుల విచారణలో జాప్యం లేకుండా చూస్తున్నామని, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నీలాదేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సునీత కుమారి, ఈడి ఎస్సీ కార్పొరేషన్ మనోహర్, ఆర్డీఓ స్రవంతి, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు ప్రతిజ్ఞ



**మహబూబ్ నగర్ జనవరి23( సమయం న్యూస్). :** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు పాల్గొని జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బందితో"భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ఇందుమూలం గా ప్రతిజ్ఞ చేస్తున్నాము" అనిఓటర్ ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణలో ఆర్ వో ల పాత్ర కీలకం

--- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.




**నారాయణపేట, జనవరి,23(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ వో ల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నారాయణపేట, మద్దూరు మున్సిపాలిటీ లకు సంబంధించిన ఆర్ వో,ఏఆర్ వో లకు మాస్టర్ ట్రైనర్ల తో ఎన్నికల నిర్వహణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూలు ఏ క్షణమైనా వెలువడే అవకాశం ఉందని, ఎన్నికల నిర్వహణ కోసం మనమంతా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆర్ వోలు శిక్షణలో చెప్పిన అంశాలన్నిటిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్గి ఉండాలన్నారు. నామినేషన్ల నుంచి మొదలుకుని స్క్రూటినీ, విత్ డ్రా, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్, చివరగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల కమీషన్ నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలని ఆమె ఆదేశించారు. అసెంబ్లీ, పంచాయితీ ఎన్నికలలో పని చేశాం..మాకు అన్ని తెలుసు అనే ధీమా లేకుండా ఏమీ తెలియదు అని శిక్షణలో మాస్టర్ ట్రైనర్లు చెప్పినవన్నీ శ్రద్ధగా వినాలన్నారు. ఏమైనా సందేహాలుంటే ట్రైనర్ లను అడిగి నివృత్తి చేసుకోవాలని ఆమె సూచించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కు సంబంధించి ఇచ్చిన హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదవాలని, అప్పుడే అన్ని విషయాలపై అవగాహన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, డిపివో సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నర్సయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులతో వాలిబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

● జిల్లా కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



**కామారెడ్డి జనవరి23( సమయం న్యూస్) :** జిల్లా కేంద్రంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, వసతి సదుపాయాలు, భోజన ఏర్పాట్లు , స్టోర్ రూమ్ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన కలెక్టర్ భోజన వసతులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి వాలిబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి అధికారులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి గిరిజన సంక్షేమ శాఖ అధికారి సతీష్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, తహసిల్దార్ జనార్ధన్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ.

● పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ జనవరి23( సమయం న్యూస్).:** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన నివాసం వద్ద బాన్సువాడ పట్టణ కేంద్రంలో సొంత స్థలాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించుకున్న 72 మంది లబ్ధిదారులకు 1 కోటి 50 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు గారు పాల్గొన్న బాన్సువాడ పట్టణ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,లబ్ధిదారులు.

## తారా ప్రభుత్వ కళాశాలలో పరాక్రమ దివస్ ఉత్సవాలు

**సంగారెడ్డి జనవరి23( సమయం న్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన స స్ విభాగాలు మరియు ఎన్సిసి విభాగము ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ దివస్ను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు. భారతదేశపు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ ఒకరిని స్వాతంత్ర సమరంలో అతివాదులలో ఒకరుగా పేరుపడి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి జపాన్ వంటి ఇతర దేశాల సహాయముతో వారితో పోరాడి స్వాతంత్రము రావడానికి కారణమైన వారిలో సుభాష్ చంద్రబోస్ ఒకరని ఆయన జయంతిని పురస్కరించుకుని జనవరి 23 న పరాక్రమ్ దివస్ జరుపుకుంటామని తెలిపినారు . ఈ జాతీయ దినోత్సవం ఆయన ధైర్యం, దృఢ సంకల్పం మరియు దేశానికి చేసిన నిస్వార్థ సేవను తెలుపుతుందని అన్నారు. ఈ రోజు విద్యార్థులు మరియు యువతకు కష్టకాలంలో కూడా ధైర్యం మరియు దేశభక్తిని అనుసరించడానికి సుభాష్ చంద్రబోస్ మార్గదర్శకులని తెలిపినారు. యువత కష్ట కాలంలో సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకుని దేశ సేవ చేయడానికి ముందు ఉండాలని ఇతడి ఆదర్శాలను పాటిస్తూ దేశభక్తితో యువత ముందుకు సాగినప్పుడు భారతదేశపు కీర్తి ప్రతిష్టలు ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండడానికి అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన స స్ అధికారులు డాక్టర్ సదయకుమార్ ,డాక్టర్ వాణి, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టండి

● బి సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు

● రంగారావు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య




**ఖమ్మం, జనవరి 23 :( సమయం న్యూస్ ) :** దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, ఆర్.ఎస్.ఎస్. సంఘ్ పరివార్ శక్తులు కలిసిదేశానికి బిగిస్తున్న కుల మతోన్మాద ఫాసిస్ట్ పద్మవ్యూహాన్ని బద్దలు కొట్టి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి విద్యార్థి, యువతపైనే ఉన్నదని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు . శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర 23వ మహాసభలు ఘనంగా ప్రారంభమైనవి. జెడ్పీ సెంటర్ నుండి మయూరి సెంటర్ మీదుగా వేలాది మంది విద్యార్థులు బిగి పిడికిలి జెండాలు చేతబట్టి, జీనా హైతో మర్ నా సిఖో–కదం ఫర్ లడ్ నా సికోఅనే నినాదాలతో ఖమ్మం పురవీధుల్లో భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు కళక్షేత్రంలోపి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు, పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సాయిబోలా లు ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థలను తన గుప్పిట్లోకి తీసుకొని ప్రజాస్వామిక వాదులను,ప్రశ్నించే గొంతులను, దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర పాలనలో ప్రభుత్వాలు పార్లమెంట్, అసెంబ్లీలో చేసిన చట్టాలు, తీసుకువచ్చిన సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు నేటికీ ఉచితంగా నాణ్యమైన సమాన విద్య, వైద్యం అందించడంలో పూర్తిగా విఫలమైనాయని తెలిపారు. దేశంలో ప్రశ్నించే గొంతులను అర్బన్ నక్సల్స్ అనే ముద్ర వేసి, జైలు పాలు చేస్తూ, చిత్రహింసలు పెడుతూ, చివరికి ఆపరేషన్ కగార్ పేరిటఅమాయక ,ఆదివాసి గిరిజనులను బూటకపు ఎన్కౌంటర్ల పేరిట హత్యలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. దేశంలో మతం ముసుగులో స్త్రీలపై దాడులు, అత్యాచారాలు చేసిన వారిని, బ్యాంకులను కొల్లగొట్టి ప్రజల డబ్బుతో విదేశాలకు పారిపోయిన బడా బాబులకు బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించడం సిగ్గుచేటని తీవ్రంగా దుయ్యబట్టారు. దేశంలో బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం- 2020 ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు లేకుండానే తీసుకువచ్చి భారతీయ విద్యా రంగాన్ని పూర్తిగా కాషాయకరిస్తూ భావి భారత పౌరులను కుల, మతోన్మాదులుగా మార్చే కుట్రలకు పాల్పడుతోందన్నారు. ప్రపంచ దేశాలు అభివృద్ధిలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే భారత విద్యార్థి ,యువత శక్తి యుక్తులను నిర్వీర్యం చేస్తూ, దేశంలో బ్రాహ్మణీయ మనువాద తిరోగమన విధానాలను పున ప్రతిష్టించే చర్యలకు ఒడిగడుతున్నారని అన్నారు. నేటి విద్యార్థి ,యువత సమాజంలో పాలకులు తీసుకు వస్తున్న దేశ వ్యతిరేక చర్యలను అడ్డుకోవాలన్నారు. విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రగతిశీల సమాజాన్ని స్థాపించుకోవాలని , ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, ఎర్ర అఖిల్ కుమార్, నరేందర్, గణేష్, సహాయ కార్యదర్శిసాయి,సురేష్, వి.వెంకటేష్, రాకేష్, కోశాధికారి మహేందర్, జే.ఎన్.యు .ఢీల్లీ పి.డి.ఎస్.యు. విద్యార్థినేత తిరుపతి,ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు అంగడి కుమార్, మునిగేల శివ ప్రశాంత్, బి.అజయ్, వి.కావ్య,పి.అనూష, దీక్షిత, సీతారాం, నాగరాజు, సాయి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరాలి

● మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం, జనవరి 23 :( సమయం న్యూస్ ) :** రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని 25నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏముందని ,కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంపై అక్రమాలు జరిగాయని దర్యాప్తు పేరుతో కేసిఆర్ ని పిలిచి ,ఏమిసాధించారు .ఇప్పుడు ఆ కాళేశ్వరం నీళ్ళే హైదరాబాద్ వాడుకుంటున్నారు. అక్రమ ఫోన్ టాపింగ్ కేసులో కేటీఆర్,హరిష్ రావుకు నోటీసులు ఇచ్చి ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేస్తున్నారు అంటూ మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా దుయ్యపట్టారు. శుక్రవారం వైరా జరిగిన మున్సిపల్ సన్నాక సమావేశంలో ఆయన మాట్లాడారు. 10ఏళ్ళు బిఆర స్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కాలంలో కాంగ్రెస్ వాళ్ళు బలాదూర్ గా తిరిగారు..ఎవరిమీద అక్రమ కేసులు బనాయించలేదు..ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంది..6 గ్యారంటీల పేరుతో కార్డులు ఇచ్చి 100రూపాయలు స్టాంప్ పేపర్స్ అగ్రిమెంట్లు ఇచ్చారు. అన్ని పథకాలు డిసెంబర్ 9న అమల్లోకి వస్తాయని మోసం చేసారు. పెంచిన పెంక్షన్ 4000, మహాలక్ష్మి 2500,రైతు భరోసా,రైతు బంధు,కల్యాణలక్ష్మి తులం బంగారం,ఆడపిల్లలకు స్కూటీలు,నిరుద్యోగ భృతి ఇలాంటి పథకాలు ఆశ చూపించి ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ బాకీ కార్డు పేరుతో ప్రజల్లోకి తీసుకెళ్లి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాదించాలి..ఎన్ని అక్రమ కేసులు పెట్టి బయపెట్టాలి అని చూస్తే వాటిని ఎదుర్కొంటామని ఎవరి బెదిరింపులకు భయపడేది లేదని కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం అని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, బానోతు మంజుల,లకావత్ గిరిబాబు,మాజీ మార్కెట్ ఛైర్మన్ RJC కృష్ణ,మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్, ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు,వీరు నాయక్,వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు మద్దెల రవి,మాజీ ఎంపిపి కట్టా కృష్ణార్జు నరావు నాయకులు విశ్వేశ్వరరావు,ఎల్లంకి సత్యనారాయణ,కొణిజర్ల మండల అధ్యక్షుడు పోట్ల శ్రీనివాసరావు,లాల్ మహ్మద్, మాజీ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిద్దాం.. సురక్షితంగా గమ్యం చేరుదాం, 'అలైవ్ అరైవ్'

● కార్యక్రమం పాల్గొన్న జిల్లా ఎస్పీ మరియు తాండూర్ ఎమ్మెల్యే.



**తాండూరు మున్సిపల్, జనవరి,23(సమయం న్యూస్) :** రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 'అలైవ్ అరైవ్' (Alive Arrive) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ మరియు తాండూర్ ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత ఇంద్ర చౌక్ నుండి ఆర్య వైశ్య ఫంక్షన్ హాల్ మీదుగా భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని రోడ్డు నిబంధనలపై నినాదాలు చేశారు. అనంతరం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు కేవలం ఒక వ్యక్తి ప్రాణాన్ని తీయడమే కాకుండా, ఆ కుటుంబం మొత్తాన్ని రోడ్డున పడేస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కుటుంబ పెద్దను కోల్పోయిన ఇళ్లు ఆర్థికంగా, సామాజికంగా చితికిపోతాయని గుర్తు చేశారు. జిల్లా పోలీస్ శాఖ తరపున 2026 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలను కనిష్ట స్థాయికి తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా ఇంటికి చేరుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..వాహనదారులు అతివేగాన్ని నియంత్రించుకోవాలని, 'వేగం కంటే ప్రాణం మిన్న' అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు. ముఖ్యంగా యువత హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం వంటి ప్రాథమిక నియమాలను విస్మరించకూడదని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించడం అనేది భయం వల్ల కాకుండా, బాధ్యతగా భావించాలని ఆయన పిలుపునిచ్చారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటివి ప్రాణాంతకమని, ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమం లో తాండూర్ డిఎస్పి ఎన్.యాదయ్య,టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్, కరణ్ కోట్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, డాక్టర్స్ అసోసియేషన్ నుండి డాక్టర్ ప్రసాద్,నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరువ చేయడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం జనవరి23( సమయం న్యూస్) :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో చేరువ కావడంలో మీసేవ కేంద్రాలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన కార్యక్రమంలో మెగా ఆధార్ క్యాంపుల ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించిన మీసేవ కేంద్ర నిర్వాహకులకు కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల, జనన--మరణ ధృవీకరణ పత్రాలు, నివాస ధృవీకరణ పత్రాలు తదితర ముఖ్యమైన సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని అన్నారు. అలాగే విద్యార్థులకు స్కాలర్షిప్ల మంజూరు, వివిధ ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆధార్ సంబంధిత సేవలు వంటి అంశాల్లో మీసేవ కేంద్రాలు ప్రజలకు మొదటి సంప్రదింపు కేంద్రాలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలు వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వస్తున్న నేపథ్యంలో, కేంద్ర నిర్వాహకులు పూర్తి అవగాహనతో సేవలు అందించడంతో పాటు, అవసరమైన పత్రాలు, విధానాలు, గడువులు తదితర అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, వేగవంతమైన సేవల అందజేత లక్ష్యంగా మీసేవ వ్యవస్థ పనిచేయాలని, ప్రజల సమస్యలను సానుకూలంగా పరిష్కరించే దిశగా నిర్వాహకులు కృషి చేయాలని అన్నారు. మెగా ఆధార్ క్యాంపుల నిర్వహణ ద్వారా వేలాది మందికి ఆధార్ నమోదు, సవరణ సేవలు అందించడం అభినందనీయమని పేర్కొంటూ, ఇదే విధంగా భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ మీసేవ కేంద్ర నిర్వాహకులను కోరారు. ప్రభుత్వ--ప్రజల మధ్య వారధిగా మీసేవ కేంద్రాలు పనిచేస్తూ, సంక్షేమ పథకాల విజయవంతమైన అమలుకు తోడ్పడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ మేనేజర్ సైదేశ్వరరావు, టి జి టి ఎస్ కృష్ణ మూర్తి, మీసేవ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

“ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# “ మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్”

● కళాశాల ప్రిన్సిపాల్- వసంత



**దౌల్తాబాద్ మండలం, జనవరి,23(సమయం న్యూస్)**
వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో “ఇంటర్మీడియట్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య” ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ అధ్యక్షతన “మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్” శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ హెడ్మాస్టర్ వీరన్న , విశిష్ట అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ బాబూసింగ్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ ముగ్గురు అతిథులు కూడా ప్రస్తుతం కాలేజ్ గా కొనసాగుతున్న స్థానిక పాఠశాలలోనే చదువుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో వీరన్న మాట్లాడుతూ, కళాశాలలో పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చెయ్యడం, ఆ సమావేశానికి నన్ను అతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ ని, అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు. విలువతో కూడిన విద్యను దౌల్తాబాద్ కళాశాల అందిస్తుందని కొనియాడారు. ఉలితో చెక్కితేనే శిల శిల్పంగా మారుతుందని, విద్యార్థులు కూడా కష్టాలు తట్టుకొని నిలబడితేనే ప్రయోజకులు అవుతారని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. నీటి బిందువు ముత్యపు చిప్పలో పడి ముత్యంగా మారుతుందని, అదే నీటి బిందువు మురికిగుంతలో పడితే పనికిరాని మురికినీరుగా మారుతుందని, విద్యార్థులు ముత్యంలాగా మారాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే వరకు బస్సు సౌకర్యం లేని వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి, కాలేజ్ లో అడ్మిషన్లు పెరిగేవిధంగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. బాబుసింగ్ మాట్లాడుతూ, మన మండల కేంద్రంలో ప్రతీ సంవత్సరం 300 కు పైగా విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేస్తున్నారని, అలాంటి వారికోసం మన దౌల్తాబాద్ లో కళాశాల ప్రారంభం కావడం, సమర్థవంతంగా పనిచేసే అధ్యాపకులు రావడం సంతోషంగా ఉందన్నారు. కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతీరోజూ కాలేజ్ కి పంపించాలని కోరారు. ప్రభాకర్ మాట్లాడుతూ, కళాశాల నిర్వహణ గురించి, అధ్యాపకుల పనితీరు గురించి విద్యార్థులను అడిగి ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నాను. ఇక్కడున్న అధ్యాపకులు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలని నిర్వహిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న లైబ్రరీని కూడా విద్యార్థులు ఉపయోగించుకోవా లన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ వసంత మాట్లాడుతూ.. మా కళాశాలలో విద్యార్థులు చదువుతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రతిభను కలిగి ఉన్నారని, అలాంటి విద్యార్థులను మరింత ప్రతిభావంతులుగా తయారు చేసేందుకు మా అధ్యాపకులు నిరంతరం కష్టపడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో రాయబోయే ఎంసెట్, నీట్, లాసెట్ లాంటి పోటిపరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం జరగబోయే ఫైనల్ ఎగ్జామ్ లో విద్యార్థులందరూ అత్యున్నత ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించాలి

- క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి.
- కలెక్టర్ సిక్తా పట్నాయక్.
- ఎస్పీ డాక్టర్ వినీత్
- ప్రాణం తిరిగి రానిది, రోడ్డు భద్రతా నియమాలు పాటిద్దాం.
- మద్యం సేవించి వాహనాలు నడపరాదు.
- రోడ్డు ప్రమాదం జరిగితే ఎక్కడైనా చూస్తే వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి.
- ప్రజలు త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మైన డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దు.
- రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈరోజు నుండి 10 రోజులు పలు కార్యక్రమాలు.




**నారాయణపేట, జనవరి,23(సమయం న్యూస్):** రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఈరోజు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా కేంద్రంలోని అభినందన గార్డెన్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, ప్రమాదాలను నివారిస్తూ, ప్రాణ నష్టాన్ని తగ్గించాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేకమైన చర్యలను చేపడుతూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. ప్రజలు ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ఇతరులు పాటించే విధంగా ప్రోత్సహించాలని ఇతరులకు ప్రాణనష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే వెంటనే వారికి సహాయం చర్యలు చేపట్టాలని, సహాయం చేసిన వారికి ప్రభుత్వం తరఫున 5000 రూపాయలు సర్టిఫికెట్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. సహాయక చర్యలు చేసిన వారికి ఎలాంటి ఇతర వేధింపు హై విట్ నెస్ అలాంటివి ఏమి ఉండవని సాధ్యమైనంత వరకు సహాయం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని ఒకవేళ రోడ్డు ప్రమాదాలు జరిగితే జీవితాంతం ఆ కుటుంబానికి భారంగా ఉండే అవకాశం ఉంటుందని, కుటుంబం జీవన పరిస్థితి రోడ్డున పడే అవకాశం ఉందని కాబట్టి ముందస్తు రోడ్డు ప్రమా దాలు జరగకుండా సాధ్యమైనంతవరకు వాహనాలకు బ్యాక్ సైడ్ లో రేడియం స్టిక్కర్స్ వేయించుకోవాలని, వాహనదారులు స్పీడ్ వెళ్లకుండా నెమ్మదిగా వాహనాల నడపాలని, సైన్ బోర్డ్స్ గమనిస్తూ వెళ్లాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల జరక్కుండా డ్రైవర్ స్టీరింగ్ వద్ద, టూ వీలర్స్ కి రీడింగ్ మీటర్ వద్ద తల్లిదండ్రుల పోటోల స్టిక్కర్లు లక్ష వరకు ఇస్తానని వాటిని పోలీస్ శాఖ ట్రాన్స్పోర్ట్ శాఖ వాహనదారులకు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం తర్వాత ప్రతి వాహనదారుడిలో మార్పు రావాలని, ఈ రోజు నుంచి మన రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో ఒక్కరు కూడా చనిపోకుండా చూడాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను అని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సంబంధిత అధికారులతో పాటు పోలీస్ శాఖ ట్రాన్స్పోర్ట్ అధికారులు ఒక్క జనవరి నెల నే కాకుండా సంవత్సరం మొత్తం రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పాఠశాల కళాశాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ... డిఫెన్సివ్ డ్రైవింగ్ తో ప్రమాదాలను తగ్గించవచ్చని ఒకవేళ ప్రమాదం సంభవించిన ప్రాణనష్టాన్ని తక్కువ చేసేలా డిఫెన్సివ్ డ్రైవింగ్ ను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని వాటిని పాటించేలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యంగా మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వవద్దని, 18 సంవత్సరాలు నిండని వారికి వాహనాలు నడిపే శక్తి ఆత్మస్థైర్యం మెలుకువలు ఉండవని తెలిపారు. సరైన సమయంలో లైసెన్స్ ని పొంది వాహనాలను నడపాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, లాంటివి జరగకుండా చేయకుండా ఉండాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు బారినపడి మరణించిన కుటుంబాలకు పోలీస్ శాఖ ప్రత్యేక సేవలు ఈ సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఎవరైనా రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబ సభ్యులకు ఇంటి దగ్గరికి వెళ్లి వారికి కావాల్సిన డాక్యుమెంట్స్, ఎఫైర్ కాఫీలు ఇతర సదు-పాయాలు ఇంటి దగ్గరనే సమకూరుస్తామని అలాంటివి ఇప్పటినుండి ఏర్పాటు చేస్తామని తెలిపారు. నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల వెంటనే గుర్తించి సత్వర సేవలందించడానికి ప్రత్యేక హార్ట్ లైన్ ఒకటి సెల్ ఫోన్ నంబర్ను ప్రవేశపెట్టడం జరుగుతుందని రోడ్డు ప్రమాదాలు గుర్తిస్తే వెంటనే ఈ నెంబర్ సమాచారం ఇస్తే సత్వర సేవలు అందించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ప్రాణం పోతే తిరిగి రాదని వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రజలు వాహనాలు నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన వాల్పోస్టర్ ఆవిష్కరించారు అనంతరం ప్రజలతో యువకులతో కలిసి రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, పోలీసు అధికారులు డీఎస్పీ నల్లపు లింగయ్య, ఆర్ అండ్ బీ ఎస్. ఈ రమణయ్య, సీఐ లు శివశంకర్ రామ్ లాల్, భగవంత్ రెడ్డి, సైదులు, ఎస్సై వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కళాశాల, పాఠశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు, డ్రైవర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పోలీసు సిబ్బంది పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం,సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు
ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్ రాజ్




**కొడంగల్ మున్సిపల్, జనవరి 23(సమయం న్యూస్)**
ఘనంగా ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం ఒ అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించిన నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయల బృందం కొడంగల్ శ్రీసరస్వతి దేవి జయంతిని పురస్కరించుకొని. వికారాబాద్ జిల్లా కొడంగల్ నవిన ఆదర్శ హైస్కూల్ లో విద్యార్థులకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్కూల్ ఫౌండర్ డి.లక్ష్మివెంకటయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ డివి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొని సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి పూజ చేసి విద్యార్థులకు ఉచితక్షరభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు పలకలు, బుక్కులు ,పంపిణీ చేశారు. అలాగే సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వేషధారణతో ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్కూల్ ఫౌండర్, ప్రిన్సిపల్, విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గురించి తెలియజేశారు.

## చేవెళ్లలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

● మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి
● భారీగా ఇతర పార్టీల నుంచి నాయకులు కార్యకర్తలు చేరుతున్నారు.”



**”చేవెళ్ల ,జనవరి . 23.( సమయం న్యూస్) :** చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య సమక్షంలో చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల గ్రామ వాసి దీ=ూ పార్టీ నాయకులు చేవెళ్ల మండల వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, యునూస్, కుమార్,ఇస్మాయిల్, జంగం ప్రసాద్, ఉబ్బటి ఆనందం, వీణ షరీఫ్ ఖాన్, వీ సతీష్, కర్నె వీరేశం, ఎ ప్రభు, ఎ విష్ణు, హైమత్ వారి అనుచరులు 80 మంది. చేవెళ్ల పట్టణ వాసి అత్తెల్లి భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారినీ పార్టీలోకి ఆహ్వానిస్తూ... శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం-ప్రిన్సిపాల్ స్వాతి



**తాండూరు, జనవరి,23(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం లోని మైనారిటీ గురుకుల పాఠశాల లో శుక్రవారం ఆన్లైన్ అడ్మిషన్స్ లాంచింగ్ కార్యక్రమం జరిగింది. ప్రిన్సిపాల్ స్వాతి మాట్లాడుతూ విద్యా సంవత్సరం 2026-27 కు గాను 5వ తరగతి లో మరియు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ (1ర్ )ఇయర్ లో ఆన్లైన్ అడ్మిషన్స్ స్టార్ట్ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. 5వ తరగతి లో 60 అడ్మిషన్లు మైనారిటీస్ మరియు 20 అడ్మిషన్స్ నాన్ మైనారిటీస్ అనగా ఎస్సి, ఎస్టీ, బీసీ,ఓసి లకి కేటాయించడం జరుగుతుంది. మైనారిటీస్ అడ్మిషన్లు మొదటగా అప్లై చేసుకున్న వరుసలో ఇవ్వడం జరుగుతుంది. నాన్ మైనారిటీస్ అడ్మిషన్లు కొరకు లక్కీ డిప్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే ఇంటర్మీడియట్ లో ఎంపీసీ బై పీసీ కోర్సులు ఉన్నట్లు తెలిపారు. ఈ అడ్మిషన్లు (ఎస్ ఎస్ సి) మార్కుల వారిగా సెలెక్ట్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. దీనికి గాను అర్హత కలిగిన విదార్థులు ఆన్లైన్ ద్వారా ఇంట్లోనుండే ఇవ్వబడిన లింక్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. లేదా స్కూల్ లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కి వచ్చి వివరాలు ఇచ్చి అప్లై చేసుకోవచ్చు అని తెలిపారు. కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు స్కూల్ లో ఫెసిలిటీస్ మరియు ఎడ్యుకేషన్ చూసి ప్రశంసించడం జరిగింది. తప్పకుండా ఆన్లైన్ అడ్మిషన్ క్యాంపెయిన్ లో తమ వంతు తోడ్పాటు ఉంటుంది అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమాల్ అక్తర్ ( ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్), అడ్మిషన్ కమిటీ, హాఫీజ్ అహ్మద్(ఇమామ్), కమ్యూనిటీ లీడర్స్, పేరెంట్ కమిటీ మెంబెర్స్, స్టాఫ్ పాల్గొని ఫ్లెక్సీలు పోస్టర్లు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ కోరడం జరిగింది. అడ్మిషన్ ఆన్లైన్ లింక్ ష్ట్రజూం://tgmreistelangana.cgg.gov.in

## మరికల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్(CI)గా ఎం. భగవంత్ రెడ్డి



**నారాయణపేట, జనవరి,23( సమయం న్యూస్) :** మరికల్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా ఎం. భగవంత్ రెడ్డి ఈరోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ని పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నూతన సీఐకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సర్కిల్ పరిధిలో శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలని, ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. ఎం. భగవంతు రెడ్డి గతంలో మహబూబ్నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వర్తించి, బదిలీపై మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా నియమితులయ్యారు. ఇప్పటివరకు మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్గా పనిచేసిన రాజేందర్ రెడ్డి మహబూబ్నగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్గా బదిలీ అయ్యారు. నూతన మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మరికల్ ఎస్సై రాము, ధన్వాడ ఎస్సై రాజశేఖర్, నర్వ ఎస్సై పబ్బతి రమేష్, మరికల్ ఎస్సై 2 మహేశ్వరి పూల మొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## జాతీయ రహదారి భద్రత మసోత్సవాలు

● మోటార్ వాహనాల చట్టం (వీఎూమ్)కు సంబంధించిన
● నిబంధనలు వివరించిన ఎస్సై వి.రమేష్ కుమార్



**కుల్కచర్ల మండలం, జనవరి,23(సమయం న్యూస్) :** రోడ్డు భద్రత నెల కార్యక్రమాలలో భాగంగా కుల్కచర్ల మండలంలోని ఒక ఇటుకల బట్టీని పోలీసులు సందర్శించారు. ఈ సందర్భంగా ఇటుకల ఫ్యాక్టరీ యజమానులు మరియు డ్రైవర్లకు మోటార్ వాహనాల చట్టం (వీఎ ూమ్)కు సంబంధించిన నిబంధనలను వివరించారు. భారీ వాహనాలను అధిక లోడుతో నడపకూడదని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఇటుకల ఫ్యాక్టరీలలో బాల కార్మికులను పనిచేయించకూడదని, పిల్లలను పనులకు వినియోగించడం చట్టరీత్యా నేరమని స్పష్టంగా హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ప్రతి ఒక్కరూ చట్ట నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసులు తెలిపారు.

## నేడు వికారాబాద్‌లో బీసీ సర్పంచ్‌ల భారీ సన్మాన సభ

- ఆర్. కృష్ణయ్యతో పాటు అన్ని పార్టీల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.
- సర్పంచులు, వార్డ్ మెంబర్లు, బీసీ బంధువులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి
- జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్



**తాండూరు, మున్సిపల్ జనవరి,23(సమయం న్యూస్) :** వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్ వేదికగా నేడు (శనివారం) నూతనంగా ఎన్నికైన బీసీ సామాజికవర్గ సర్పం చ్‌లకు అభినందనగా సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు బీసీ సంఘము జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జాతీయ స్థాయి బీసీ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ సదస్సుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మాజీ ఎంపీ వి. హనుమంత రావు, మాజీ స్పీకర్ మధుసూదనా చారి, ప్రముఖ బీసీ నాయకులు బి. జ్ఞానేశ్వర్ ముదిరాజ్, స్వామి గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీసీ సర్పంచ్‌లను గౌరవించుకోవడంతో పాటు, స్థానిక సంస్థల్లో బీసీల ప్రాధాన్యత, పాలనలో వారి పాత్ర, భవిష్యత్ కార్యాచరణ, హక్కుల పరిరక్షణ అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బీసీ సర్పంచ్‌లకు ధైర్యం, దిశానిర్దేశం లభించడంతో పాటు, బీసీ ఐక్యత మరింత బలోపేతం అవుతుందని రాజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నలుమూలల నుంచి ముఖ్యగా తాండూర్ నుండి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఈ సన్మాన సభను విజయవంతం చేయాలని రాజ్‌కుమార్ కందుకూరి పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ బస్సు- లారీ ఢీ పలువురికి గాయాలు



**తాండూరు మున్సిపల్, జనవరి,23(సమయం న్యూస్) :** తాండూరు నుండి మెట్ల కుంట వెళ్తున్న ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్న సంఘటన శుక్రవారం తాండూరు పట్టణంలో చోటుచేసుకుం ది. బస్సు డ్రైవర్ నారాయణ కండక్టర్ యాదమ్మ తెలిపిన వివరాల ప్రకారం... తాండూరు నుండి మెట్ల కుంట బస్సు బస్టాండ్ నుండి బయలుదేరే సమయంలో ఓవర్ లోడుతో అతివేగంగా దూసుకు వచ్చిన లారీ ఢీకొన్నట్లు తెలిపా రు. లారీ బస్సు ప్రమాదంలో బస్సు డ్రైవర్ నారాయణ కండక్టర్ యాదమ్మ అలాగే ప్రయాణికుడు బాలుడు ఆర్యన్ కు గాయాలు అవ్వడంతో జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. లారీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

## విద్యార్థినీ విద్యార్థులకు సి.ఎస్.ఐ.ఆర్..ఐ.ఐ.సి టి ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ.

- ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లకు విద్యా పర్యటన
- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. బి.శ్రీనివాస్ రెడ్డి




**కొడంగల్ మున్సిపల్, జనవరి,23(సమయం న్యూస్) :** కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల. బి.ఎస్.సి. ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ సంవత్సర విద్యార్థులు కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలోఅకడమిక్ అభివృద్ధి, ప్రాయోగిక జ్ఞానం మరియు పరిశోధనపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు సి. ఎస్. ఐ. ర్ – ఐ. ఐ. సి టి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ మరియు ఉస్మానియా విశ్వ విద్యాలయం, హైదరాబాద్ లకు విద్యా పర్యటనను నిర్వహించడం జరిగింది. ఐ. ఐ.సి టి సందర్శన సమయంలో విద్యార్థులకు అత్యాధునిక పరిశోధనా ప్రయోగశాలలు, శాస్త్రీయ పరికరాలు మరియు అక్కడ జరుగుతున్న ప్రపంచ స్థాయి పరిశోధన కార్యక్రమాలపై ఐ. ఐ. సి. టి శాస్త్రవేత్తలు విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలతో జరిగిన పరస్పర చర్చలు విద్యార్థుల్లో పరిశోధన పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఉన్నత విద్యకు ప్రేరణనిచ్చాయి. అదేవిధంగా ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని వివిధ అకాడమిక్ విభాగాలు, పరిశోధనా కేంద్రాలు మరియు ఉన్నత విద్యావకాశాలపై విద్యార్థులకు గల అవకాశాలను ప్రొఫెసర్ లు వివరించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యా వాతావరణాన్ని ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం ఈ సందర్శన ద్వారా విద్యార్థులకు లభించింది. ఈ విద్యా పర్యటన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా, విజ్ఞానవంతంగా మరియు ప్రేరణాత్మకంగా నిలిచింది. ఈ విద్యా పర్యటన ప్రిన్సిపాల్ డా.బి. శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో అధ్యాపకులు యం.హరిప్రియ డా. వి. శ్రీధర్ కుమార్. డా. కె. రమేష్ బాబు. కె. అన్నపూర్ణ టి. స్వరూప రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇలాంటి క్షేత్ర పర్యటనల వల్ల విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు పెరుగుతాయని, ఏదైనా ఒక అంశం గురించి విభిన్న కోణం నుండి ఆలోచించే అవకాశం లభిస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

## వసంత పంచమి వేడుకలు, క్రీడలు




**చేవెళ్ల ,షాబాద్ ,జనవరి :23 .(సమయం న్యూస్) :** ,షాబాద్ బాయ్స్ ఉన్నత పాఠశాల వసంత పంచమి వేడుకలు, క్రీడాలు నిర్వహించారు. పాఠశాల యజమాన్యం సుభాష్ చంద్రబోస్ జయంతిని జరుపుకున్నారు. లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ రాజ్, విద్యార్థులకు శ్రీ పంచమి ప్రాముఖ్యత ను వివరించారు. తదుపరి రిపబ్లిక్ దే పురస్కరించుకొని, పి టి,సార్ సత్యనారాయణ ,సుశీల టీచర్ టాస్ వేసి క్రీడాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సుభాష్ రెడ్డి, వెంకటరమణ, శ్రీధర్, రాంచేందర్, గోపాల్, టీచర్లు నిర్మల, సుగుణ, సునీత,స్వరూప రాణి అందరు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

- ప్రజా పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం..
- ఇందిరమ్మ స్ఫూర్తితో రేవంత్ పాలన..
- ఐదు మున్సిపాలిటీల అభివృద్ధికి సంపూర్ణ సహకారం...
- మున్సిపల్ ఎన్నికల్లో సర్వేలన్నీ కాంగ్రెస్ కె అనుకూలం..
- సమిష్టిగా పని చేసి ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురేయండి...
- కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి...
- కాంగ్రెస్ లో వర్గాలు లేవు - ఉన్నది కాంగ్రెస్ వర్గమే.నీలం మధు ముదిరాజ్
- అందరి అభిప్రాయం మేరకే టిక్కెట్లు,కలిసి పని చేస్తే మనదే విజయం.- కాట శ్రీనివాస్ గౌడ్...
- ఐదు మున్సిపాలిటీల ఎన్నికల సన్నాహక సమావేశం...



**పటాన్ చెరు,జిన్నారం, జనవరి 23(సమయం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని కార్మిక శాఖ మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి అన్నారు. శుక్రవారం పటాన్ చెరు నియోజకవర్గంలోని ముత్తంగి పీ ఎస్ అర్ గార్డెన్స్ లో ఇంద్రేశం,ఇస్నాపూర్ మున్సిపాలిటీలు, జిన్నారం ఎన్ ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో గుమ్మడిదల, జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల కాంగ్రెస్ సన్నాహక సమావేశానికి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్, పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తాను వ్యక్తిగతంగా నిర్వహించిన సర్వేలో పటాన్ చెరులో కాంగ్రెస్ కె అనుకూలంగా ఉందన్నారు. గెలుపు గుర్రాలకు టిక్కెట్లు ఇచ్చి అందరూ సమిష్టిగా కష్టపడి పనిచేస్తే ఐదు మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగురవేయవచ్చని ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో సాగుతున్న ప్రజా పాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. బీ అర్ ఎస్ పార్టీ కేటీఆర్ నాయకత్వంలో వరుస ఓటములు ఎదురవుతున్న సోషల్ మీడియా ద్వారా అవాస్తవలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఆ పార్టీ సోషల్ మీడియాను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ సోషల్ మీడియాను బలోపేతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ద్వారా ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం తో లబ్ది చేకూరుతుందని ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లి పార్టీ గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ల విషయంలో తీవ్ర పోటీ నెలకొందని,క్షేత్ర స్థాయిలో ప్రజలు, కార్యకర్తల అభిప్రాయం మేరకు సమిష్టి నిర్ణయంతో గెలుపు గుర్రాలకు టిక్కెట్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. టిక్కెట్లు దక్కని నేతలు అసంతృప్తి కి గురికాకుండా పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఆ నాయకులకు అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయడంతో పాటు పార్టీ పదవులలో పెద్దపీట వేసి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. మెదక్ పార్లమెంటు ఇంచార్జి నీలం మధు మాట్లాడుతూ కొందరు నాయకులు పనిగట్టుకుని కాంగ్రెస్ లో వర్గాలు ఉన్నాయని కార్యకర్తలను అయోమయానికి గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు, కానీ కాంగ్రెస్ లో వర్గాలు లేవని ఉన్నది ఒక్కటి కాంగ్రెస్ పార్టీ వర్గమేనని స్పష్టం చేశారు. అందరి ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేసి ఐదు మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కష్టపడ్డ కార్యకర్తలకు మంచి రోజులు రాబోతున్నాయని పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఎక్కడ టిక్కెట్ల కేటాయింపు జరగలేదని అందరి అభిప్రాయాలను తీసుకుని గెలిచే నాయకులకు టిక్కెట్లు కేటాయిస్తామన్నారు. టిక్కెట్ దక్కని నాయకులు నిరుత్సాహపడకుండా పార్టీ అధిష్టాన నిర్ణయాన్ని గౌరవించి వారి గెలుపు కోసం పని చేయాలని కోరారు. టిక్కెట్లు రాని నాయకులకు పార్టీ పదవులలో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి కాంగ్రెస్ గెలుపుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీలు శశికళ యాదవ రెడ్డి, చిన్న ముదిరాజ్, కార్పొరేటర్ పుష్ప నగేష్, మండల , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇటుకల తయారీ కేంద్రాల నిర్వాహకులు,రవాణాదారులు నిబంధనలు పాటించాలి

### కులకచ్చర్ల ఎస్సై వి.రమేష్ కుమార్



**కులకచ్చర్ల మండలం, జనవరి,23(సమయం న్యూస్) :** కులకచ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇటుకల తయారీదారులతో కులకచ్చర్ల ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో కులకచ్చర్ల పోలీస్ స్టేషన్‌లో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఇటుకల తయారీ కేంద్రాల నిర్వాహకులు మరియు రవాణాదారులు తప్పనిసరిగా పాటించాల్సిన చట్టపరమైన నిబంధనలను పోలీస్ అధికారులు వివరి ంచారు. ముఖ్యంగా పిల్లల శ్రమ (Child Labour) పూర్తిగా నిషేధించబడినదని గట్టిగా హెచ్చరించారు. ఇటుకల తయారీ కేంద్రాల్లో పిల్లల శ్రమ జరుగుతున్నట్టు ఇప్పటికే పోలీసుల దృష్టికి వచ్చిన సందర్భాలలో, సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేసి, ఆ పిల్లలకు పునరావాసం ఏర్పాటు చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా పిల్లల శ్రమకు పాల్పడితే ఎలాంటి సడలింపులు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టంగా తెలియజేశారు. అదేవిధంగా, ఇటుకల రవాణాలో అతిగా లోడ్ చేసిన వాహనా లు(Overload Vehicles), నియంత్రణ లేకుం డా నడిపే వాహనాల వల్ల రహదారులపై ఇటుకలు జారిపడి ఇతర వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి నిర్లక్ష్య చర్యల కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశముందని హెచ్చరించారు. కాబట్టి వాహనాలను నియంత్రిత వేగంతో, నిబంధనల మేరకు మాత్రమే నడపాలని సూచించారు. మరియు ఇటుకల తయారీలో అక్రమంగా ఇసుక, మట్టి, కట్టెలు (షశీశీ) వినియోగించడం చట్టవిరుద్ధమని, అలాగే ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా విద్యుత్ శాఖ అనుమతి లేకుండా అక్రమంగా విద్యుత్ వినియోగించడం కూడా నేరమని వివరించారు. ఈ తరహా అక్రమాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్ని వాహనాలు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్నట్టు గుర్తించామని, ఇది చట్టవిరుద్ధమని తెలిపారు. అలాగే కొంతమంది డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా (ఇన్సూరెన్స్), ఫిట్‌నెస్ సర్టిఫికేట్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని పేర్కొని, అటువంటి వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చట్టాన్ని గౌరవిస్తూ, పిల్లల భవిష్యత్తును కాపాడే దిశగా పిల్లల శ్రమకు పూర్తిగా దూరంగా ఉండాలని, అలాగే రహదారి భద్రత మరియు ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాలని ఇటుకల తయారీదారులకు పోలీసులు స్పష్టంగా సూచించారు.



## ఓటు హక్కు వజ్రాయుధంలాంటిది

- యాలాల తాహసీల్దార్ వెంకటస్వామి

**యాలాల మండలం, జనవరి,23(సమయం న్యూస్) :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని యాలాల తాహసిల్దార్ వెంకటస్వామి అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ కార్యాలయం ఎదుట ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... ఓటు హక్కు ప్రతి భారతీయుడికి రాజ్యాంగం కల్పించిన గొప్ప వరమన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటును దుర్వినియోగం కాకుండా ప్రజాస్వామ్య బద్ధంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్, ఆర లు వేణు, చరణ్, జిపిఓలు, సిబ్బంది ఉన్నారు

## ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ గా మున్వర్ అలీ



**ఖమ్మం జనవరి 23 : ( సమయం న్యూస్ )** ఎదులాపురం మున్సిపల్ కమిషనర్ గా మున్వర్ అలీ నియమి తుల య్యారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు



## ప్రజా సంక్షేమం కోసం సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట, జనవరి,23(సమయం న్యూస్) :** గ్రామస్థాయిలో ప్రజల సంక్షేమం కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నారాయణపేట స్కిల్ డెవలప్మెంట్ సింగారం ట్రైనింగ్ సెంటర్లో నూతన సర్పంచ్ లకు నిర్వహిస్తున్న తొలి దశ శిక్షణ ముగింపు కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొలి దశలో ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో వివిధ మండలాలకు చెందిన సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి శిక్షణా సంస్థ వారు రూపొందించిన కరదీపికలోని అన్ని అంశాలపై సుశిక్షితులైన మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ అందించడం జరిగిందని, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. సర్పంచ్ లు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వినియోగించాలని తెలిపారు. అనంతరం శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సుధాకర్ రెడ్డి, డి ఆర్ డి ఏ మొగులప్ప ఎంపీడీఓ లు సర్పంచ్ లు జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.....



# సూర్య, ఇషాన్ విధ్వంసం

రాయ్‌పూర్ లో పరుగుల వరద.. భారత్ రికార్డు విజయం

సిరీస్ లో 2-0 ఆధిక్యం

కివీస్ విలవిల

- 209 పరుగుల లక్ష్యం 15.2 ఓవర్లలోనే పూర్తి
- కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడిన సూర్య కుమార్ (37 బంతుల్లో 82 నాటౌట్)



**రాయ్‌పూర్, జనవరి 24:**

రాయ్‌పూర్ వేదికగా శుక్రవారం రాత్రి జరిగిన రెండో టీ-20 సమరంలో భారత బ్యాటర్లు విశ్వరూపం ప్రదర్శించారు. న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని మంచినీళ్ల ప్రాయంలా ఛేదించారు. బౌలర్ల వైఫల్యంతో భారీ స్కోరు సమర్పించుకున్నప్పటికీ, బ్యాటింగ్ లో ఆకాశమే హద్దుగా చెలరేగి కివీస్ కు చుక్కలు చూపించారు. కేవలం 15.2 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకోవడమే కాకుండా, ఐదు మ్యాచ్ ల సిరీస్ లో 2-0 ఆధిక్యాన్ని సాధించారు.

### సూర్య.. ఇషాన్.. సునామీ

లక్ష్య ఛేదనలో భారత ఓపెనర్ ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ముఖ్యంగా ఇషాన్ కిషన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. కేవలం 32 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్లతో 76 పరుగులు చేసి ఇన్నింగ్స్ కు గట్టి పునాది వేశారు. ఆయన స్ట్రైక్ రేట్ కివీస్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసింది. ఇషాన్ అవుటైన తర్వాత క్రీజులో పాతుకుపోయిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన మార్కు షాట్లతో మైదానం నలువైపులా పరుగుల వరద పారించారు. 37 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 82 పరుగులు చేసి అజేయంగా నిలిచారు.

### రికార్డు స్థాయి ఛేదన

సాధారణంగా 200 పరుగుల లక్ష్యం అంటే చివరి ఓవర్ వరకు ఉత్కంఠ ఉంటుంది. కానీ భారత బ్యాటర్ల ధాటికి ఈ మ్యాచ్ ఏకపక్షంగా మారింది. ఇషాన్, సూర్యకు తోడుగా చివర్లో శివమ్ దూబే (18 బంతుల్లో 36 నాటౌట్) కూడా మెరుపులు మెరిపించారు. ఫలితంగా ఇంకా 28 బంతులు మిగిలి ఉండగానే భారత్ రికార్డు విజయాన్ని నమోదు చేసింది. టీ-20 చరిత్రలో 200 పైచిలుకు లక్ష్యాన్ని ఇంత వేగంగా ఛేదించడం ఇదే తొలిసారి కావడం విశేషం.

### కివీస్ పోరాటం వృథా

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (44), కెప్టెన్ శాంట్నర్ (47 నాటౌట్), డెవాన్ కాన్వే (19) రాణించడంతో కివీస్ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా తలా రెండు వికెట్లు పడగొట్టారు. బ్యాటింగ్ కు అనుకూలించే పిచ్ కావడంతో బౌలర్లు ప్రభావం చూపలేకపోయారు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కిషన్ కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

# భారత్‌కు రాకుంటే భారీ మూల్యం

బంగ్లాదేశ్ నిర్ణయంతో రూ. 240 కోట్ల నష్టం

టీ-20 ప్రపంచకప్ నుంచి తప్పుకుంటే నిధులు కట్

- ద్వైపాక్షిక సిరీస్ లపైనా ప్రభావం

**ఢిల్లీ/ఢాకా, జనవరి 24:**

భారత్ వేదికగా 2026లో జరిగే ఐసీసీ టీ-20 ప్రపంచకప్ లో పాల్గొనబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) చేసిన ప్రకటన ఆ దేశ క్రికెట్ కు శాపంగా మారనుంది. భద్రతా కారణాల సాకుతో తమ మ్యాచ్ లను శ్రీలంకకు మార్చాలని, లేదంటే టోర్నీని బహిష్కరిస్తామని బీసీబీ హెచ్చరించింది. అయితే ఈ అనాలోచిత నిర్ణయం వల్ల బంగ్లాదేశ్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ప్రపంచకప్ నుంచి తప్పుకుంటే బీసీబీ దాదాపు రూ. 240 కోట్లు (బంగ్లా కరెన్సీలో రూ. 325 కోట్లు) నష్టపోయే ప్రమాదం ఉంది. ఐసీసీ నుంచి రావాల్సిన ఆదాయ వాటాతో పాటు బ్రాడ్ కాస్టింగ్ హక్కుల ద్వారా వచ్చే నిధులను కోల్పోవాల్సి వస్తుంది. బోర్డు మొత్తం ఆదాయంలో ఇది 60 శాతానికి సమానం. దీనికి తోడు స్పాన్సర్లు కూడా వెనక్కి తగ్గితే బోర్డు ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారవుతుంది. ఈ నిర్ణయం ఆగస్టులో భారత్ తో జరగాల్సిన ద్వైపాక్షిక సిరీస్ పైనా ప్రభావం చూపనుంది. భారత్ తో సిరీస్ ద్వారా వచ్చే ఆదాయం ఇతర దేశాలతో ఆడే 10 మ్యాచ్ లతో సమానం. ఇప్పుడు ఆ ఆదాయానికి కూడా గండి పడనుంది. రాజకీయ కారణాలతో ప్రభుత్వ క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తీసుకున్న ఈ నిర్ణయంపై సీనియర్ ఆటగాళ్లు అసంతృప్తిగా ఉన్నా బయటకు చెప్పలేకపోతున్నారు. బంగ్లా స్థానంలో స్కాట్లాండ్ కు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి.

## బంగ్లాపై చర్యలకు రంగం సిద్ధం?

### జై షా సీరియస్.. దుబాయ్ లో మంతనాలు

**దుబాయ్, జనవరి 24:**

2026 టీ-20 ప్రపంచకప్ కోసం భారత్ కు వచ్చేందుకు బంగ్లాదేశ్ నిరాకరిస్తుండటంతో ఐసీసీ చైర్మన్ జై షా కఠిన చర్యలకు ఉపక్రమించారు. దుబాయ్ వేదికగా దీనిపై ముమ్మర సంప్రదింపులు జరుపుతున్నారు. భద్రతా కారణాలతో తమ మ్యాచ్ లను శ్రీలంకకు మార్చాలని బంగ్లా కోరగా, ఐసీసీ ఆ విజ్ఞప్తిని ఇప్పటికే తిరస్కరించింది. భారత్ లో ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేసింది. అయినా బీసీబీ వెనక్కి తగ్గకపోవడంతో జై షా తీసుకోబోయే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

# రంజీలో సర్ఫరాజ్ 'డబుల్' మోత



- హైదరాబాద్ పై 227 పరుగులతో విధ్వంసం
- ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో 5వ ద్విశతకం
- 5 వేల పరుగుల మైలురాయి దాటిన ముంబై స్టార్

**హైదరాబాద్, జనవరి 24 :** దేశవాళీ క్రికెట్ లో పరుగుల వరద పారిస్తున్న ముంబై స్టార్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ మరోసారి చెలరేగిపోయాడు. 2025-26 రంజీ ట్రోఫీలో భాగంగా హైదరాబాద్ తో జరుగుతున్న మ్యాచ్ లో అద్భుతమైన ద్విశతకంతో కదంతొక్కాడు. ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదికగా సాగుతున్న ఈ పోరులో సర్ఫరాజ్ కేవలం 219 బంతుల్లోనే 227 పరుగులు చేసి ముంబైని పటిష్ట స్థితిలో నిలిపాడు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ముంబై జట్టు ఆరంభంలో తడబడింది. 82 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో పడింది. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన సర్ఫరాజ్.. ఆరంభంలో ఆచితూచి ఆడినా, ఆ తర్వాత తన సహజ సిద్ధమైన దూకుడుతో హైదరాబాద్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. తొలిరోజు ఆట ముగిసే సమయానికి 142 పరుగులతో నిలిచిన అతడు.. రెండో రోజూ అదే జోరు కొనసాగించాడు. కేవలం 206 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా 19 ఫోర్లు, 9 భారీ సిక్సర్లతో 227 పరుగులు చేసి అవుటయ్యాడు. అతడి ఇన్నింగ్స్ తో ముంబై జట్టు 560 పరుగుల భారీ స్కోరు సాధించింది. హైదరాబాద్ జట్టుకు సారథ్యం వహిస్తున్న టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ ఈ మ్యాచ్ లో ప్రభావం చూపలేకపోయాడు. సర్ఫరాజ్ జోరు ముందు సిరాజ్ బౌలింగ్ తేలిపోయింది. అతడు కేవలం ఒక వికెట్ మాత్రమే దక్కించుకున్నాడు. తాజా ఇన్నింగ్స్ తో సర్ఫరాజ్ ఖాన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్ లో ఐదో డబుల్ సెంచరీ నమోదు చేశాడు. అంతేకాకుండా 5 వేల పరుగుల మైలురాయిని కూడా అధిగమించాడు. 28 ఏళ్ల సర్ఫరాజ్ ఇప్పటివరకు 61 మ్యాచ్ ల్లో 91 ఇన్నింగ్స్ లు ఆడి 64కు పైగా సగటుతో 5,090 పరుగులు సాధించాడు. ఇందులో 17 సెంచరీలు, 16 అర్ధ సెంచరీలు ఉన్నాయి. విజయ్ హజారే, సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలతో పాటు రంజీలోనూ నిలకడగా రాణిస్తూ జాతీయ జట్టు సెలెక్టర్లకు గట్టి సవాల్ విసురుతున్నాడు.




# మార్చికి మారిన స్వయంభు మూవీ

కార్తీకేయ2తో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు నిఖిల్. కానీ ఆ తర్వాత వేసిన రాంగ్ స్టెప్స్ వల్ల ఇమేజ్ డ్యామేజ్ చేశాయి. 18 పేజెస్ పాజిటివ్ టాక్ తెచ్చుకున్నా పైసల్ రాలేదు. ఇక స్పై, అప్పుడో ఎప్పుడో ఇప్పుడో భారీ డిజాస్టర్స్‌గా నిలవడంతో స్లో అండ్ స్టడీగా మూవీస్ చేస్తున్నాడు. నెక్స్ట్ పీరియాడిక్ వార్ డ్రామా స్వయంభుతో గట్టిగా కొట్టాలని ప్రయత్నిస్తున్నాడు. ఈ సినిమా కోసం గెటప్స్ ఛేంజ్ చేయడమే కాదు దాదాపు రెండేళ్లు ఈ సినిమాకే కమిటయాడు. స్వయంభు 170 రోజుల భారీ షెడ్యూల్ షూట్ కంప్లీట్ చేసుకుని ఈ మధ్యే గుమ్మడికాయ కొట్టేసింది టీం. ఈఏడాది ఫిబ్రవరి13న థియేటర్లలోకి తీసుకురాబోతున్నట్లు ఎనౌన్స్ చేశారు. సంయుక్త మీనన్, నభా నటేష్ హీరోయిన్స్. అయితే ఈ సినిమా రిలీజ్ కావడానికి సమయం దగ్గర పడుతున్నా టీం ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. జస్ట్ షూట్ కంప్లీటైన వీడియో తప్ప మరో అప్డేట్ లేదు. సంక్రాంతికి పోస్టర్స్ వేసినప్పటికీ.. రిలీజ్ డేట్ మాయం అయ్యింది. స్వయంభును అత్యంత భారీ బ్జడెట్ చిత్రంగా నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్. ఫిబ్రవరిలో స్వయంభు పోస్ట్ పోన్ అవడం పక్క. అయితే నెక్స్ట్ ఏ డేట్ కు వస్తాడనే దానిపై రాకరకలా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుతున్న సమాచారం ప్రకారం మార్చి 23 లేదా ఏప్రిల్ 30న రిలీజ్ చేసే ఛాన్సు ఉందని సమాచారం. అటు నిఖిల్ కూడా ఈ సినిమాపై ఎంతో నమ్మకంపెట్టుకున్నాడు. స్వయంభు కోసం చాలా కష్టపడి గుర్రపు స్వారీలు, కత్తి యుద్ధలు వంటివి నేర్చుకున్నాడు. మరి నిఖిల్ కు స్వయంభు మరొక పాన్ ఇండియా హిట్ ఇస్తుందో లేదో చూడాలి.

# చీకటిలో.. ఓ క్రైమ్ థ్రిల్లర్




**థియేటర్‌లో వరుస సినిమాలు అలరిస్తున్నా.. కొన్ని చిత్రాలు ఇప్పటికీ నేరుగా ఓటీటీ వేదికల్లో విడుదలవుతూ ఆసక్తిని పెంచుతున్నాయి. శోభిత ధూళిపాళ్ల కీలక పాత్రలో రూపొందిన తాజా చిత్రం 'చీకటిలో..'. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నేరుగా విడుదలైంది.**

నెల్లూరు సంధ్య (శోభిత ధూళిపాళ్ల) ఓ వార్తా ఛానల్‌లో యాంకర్. క్రైమ్ కథనాలను ప్రేక్షకులకు ప్రజెంట్ చేస్తూ ఉంటుంది. టీఆర్పీల కోసం కాకుండా వాస్తవాలను వెల్లడించాలన్నది ఆమె అభిమతం. అందుకు విరుద్ధంగా ఛానల్ వ్యవహరిస్తుండటం తో స్నేహితురాలు బాబీతో(అదితి) కలిసి సొంతంగా పాడ్‌కాస్ట్ ఛానల్ పెట్టాలని నిర్ణయించుకుంటుంది. అదే సమయంలో అమర్‌తో (విశ్వదేవ్ రాచకొండ) ప్రేమలో ఉంటుంది. ఇరు కుటుంబాలు పెళ్లి అంగీకరించిన ఆనందంలో ఉండగా.. బాబీ, అతని బాయ్ ఫ్రెండ్ దారుణంగా హత్యకు గురవుతారు. బాబీని అత్యాచారం చేసి చంపేస్తారు. ఆ హత్య చేసింది వాచ్‌మెన్ అని సంధ్య గుర్తించడంతో కేసు క్లోజ్ అయిపోతుంది. అప్పుడే సంధ్యకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఫోన్ వస్తుంది. తనని పట్టుకోలేక, ఓ అమాయకుడిని బలి పశువును చేశారంటూ అసలు హంతకుడు సంధ్యకు చెబుతాడు. దీంతో పోలీస్ ఆఫీసర్ రాజీవ్ (చైతన్య)తో కలిసి సంధ్య ఇన్వెస్టిగేషన్ మొదలు పెడుతుంది. అలా మొదలైన ఆమె ఇన్వెస్టిగేషన్ ప్రయాణం ఎన్ని మలుపులు తీసుకుంది? పాతికేళ్ల కిందట గోదావరి జిల్లాల్లో జరిగిన హత్యలతో ఈ హత్యకు ఉన్న సంబంధం ఏంటి? వీటి వెనుక ఎవరు ఉన్నారన్నది అసలు కథ. క్రైమ్ మిస్టరీ థ్రిల్లర్లు తెలుగు ప్రేక్షకులకు కొత్తేమీ కాదు. వాటిని ఎంత ఆసక్తికరంగా, ఉత్కంఠతో చూపించామన్న దానిపైనే సినిమా విజయం ఆధారపడి ఉంటుంది. 'చీకటిలో' మూవీ కోసం దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి ఎంచుకున్న కథా వస్తువుకు పాడ్ కాస్ట్ అనే పాయింట్ జోడించి చెప్పడం కొత్తగా ఉంది. అలాగే చివరి వరకూ హంతకుడు ఎవరో తెలియకుండా సన్నివేశాలను రాసుకున్న తీరూ అలరిస్తుంది. అయితే, కథలో ఉన్న కీలక పాయింట్‌ను బలంగా ప్రజెంట్ చేయలేకపోయారు. పాతికేళ్ల కిందటి హత్యాచార ఘటనతో కథను మొదలు పెట్టిన దర్శకుడు.. ఓ క్రైమ్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుడు చూడబోతున్నాడనే హింట్ ఇచ్చేశాడు. టీవీ యాంకర్ నెల్లూరు సంధ్య నేపథ్యం, కుటుంబం, అమర్‌తో ప్రేమ ఇలా ఆమె ప్రపంచాన్ని పరిచయం చేస్తూ కాస్త నెమ్మదిగా కథలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశాడు. ఎప్పుడైతే సంధ్య స్నేహితురాలు బాబీ హత్య జరుగుతుందో.. అప్పుడే అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో పోలీస్ ఆఫీసర్ రాజీవ్‌తో కలిసి సంధ్య సాగించే ఇన్వెస్టిగేషన్ నెమ్మదిగా సాగుతుంది. ఇదే తరహాలో మరో జంట హత్యకు గురవడంతో కథ, కథనాలు ఆసక్తికరంగా మారతాయి. స్పెషల్ ఆఫీసర్ ఆనందిని (ఇషా చావ్లా) రంగ ప్రవేశంతో కథలో వేగం పెరుగుతుందని అనుకుంటే.. కొత్తదనమేమీ ఉండదు. సంధ్య ఇన్వెస్టిగేషన్ చేస్తుంటే, ఉన్నతాధికారులు సైతం ఆమెను ఫాలో అవ్వడం ఏమంత ఆసక్తికరంగా అనిపించదు. పైగా పోలీసులు పెట్టిన హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి 'మరో హత్య చేసే లోపు నన్ను పట్టుకోండి' అంటూ హంతకుడే సవాల్ విసరడం కాస్త హాస్యాస్పదంగా ఉంటుంది. ఆ హత్యల వెనుక కారణం అంత బలమైనదిగా అనిపించదు. నెల్లూరు సంధ్య పాత్రలో శోభిత ధూళిపాళ్ల న్యాయం చేశారు. చైతన్య, ఇషా చావ్లా, సురేశ్, రవీంద్ర విజయ్, శ్రీనివాస్ వడ్లమాని తమ పాత్రల్లో ఒదిగిపోయారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. కథనం నెమ్మదిగా సాగినా.. కథను చివరి వరకూ ఆసక్తికరంగా చూపించడంలో శరణ్ కొప్పిశెట్టి విజయం సాధించారు.

# సునీతా విలియమ్స్‌ను కలిసిన ప్రకాశ్ రాజ్




కేరళలోని కోజికోడ్‌లో జరుగుతున్న సాహిత్య ఉత్సవం (ఒక అపురూప ఘట్టానికి వేదికైంది. భారత సంతతికి చెందిన ప్రముఖ వ్యోమగామి సునీతా విలియమ్స్‌ను దిగ్గజ నటుడు ప్రకాశ్ రాజ్ ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కలుసుకున్నాడు. ప్రస్తుతం కేరళలో లిటరేచర్ ఫెస్టివల్ జరుగుతుండగా.. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చింది సునీత విలియమ్స్. అయితే ఇటీవలే నాసా నుంచి పదవీ విరమణ పొంది భారత పర్యటనకు వచ్చిన సునీతా విలియమ్స్‌తో గడిపిన క్షణాలను ప్రకాశ్ రాజ్ తన సామాజిక మాధ్యమాల ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఈ జనరేషన్ అత్యంత ధైర్యవంతురాలైన మహిళను కలవడం తనకు దక్కిన గొప్ప గౌరవమని, ఈ జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని ప్రకాశ్‌రాజ్ ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.



# శశిరేఖ ఫుల్ వీడియో సాంగ్ విడుదల

సంక్రాంతికి విడుదలై, ప్రేక్షకులకు వినోదం పంచిన చిత్రాల్లో 'మన శంకరవరప్రసాద్ గారు' ఒకటి. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ మూవీ ఇప్పటికే రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ విజయోత్సాహంలో భాగంగా చిత్ర బృందం.. 'శశిరేఖ' ఫుల్ వీడియో సాంగ్ ను శుక్రవారం విడుదల చేసింది. అనంత శ్రీరామ్ రాసిన ఈ పాటకు భీమ్స్ సంగీతం అందించారు. మధుప్రియతో కలిసి పాట కూడా పాడారు.

# మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా?

**మందు డైలాగ్‌లతో రీల్స్ తగవన్న అనిల్ రావిపూడి**

మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాలోని మధుపానం.. ధనాధన్' డైలాగ్ ఎంతటి సంచలనం సృష్టించిందో మనందరికీ తెలిసిందే, అయితే ఈ క్రేజ్‌ను చూసి మురిసిపోవాలా లేక ఆందోళన చెందాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అనిల్ రావిపూడి తన మనసులోని మాటను బయటపెట్టారు. చిరంజీవి ఆ డైలాగ్ చెప్పిన తీరుకు అభిమానులు ఫిదా అయ్యారు, అయితే ఆ క్రేజ్‌ను కొందరు నెటిజన్లు, చిన్నారులతో కూడా అలాంటి రీల్స్ చేయించడం ఇబ్బందికరంగా మారింది. దీనిపై అనిల్ రావిపూడి స్పందిస్తూ మన శంకర్ వర ప్రసాద్ గారు (చిరంజీవి) ఎప్పుడూ క్రమశిక్షణకు మారుపేరని, ఆయన సినిమాలోని డైలాగులను తప్పుడు మార్గంలో ప్రచారం చేయవద్దని కోరారు. సినిమా డైలాగులు పేలడం, అవి సోషల్ మీడియాలో ట్రెండ్ అవ్వడం సహజం. కానీ, ఒక మద్యపానానికి సంబంధించిన డైలాగ్ చిన్న పిల్లల నోట రావడం, వారు ఆ బాటిళ్లతో రీల్స్ చేయడం అనేది కాస్త ఆలోచించాల్సిన విషయమని అనిల్ రావిపూడి అభిప్రాయపడ్డారు. ఒక డైలాగ్ హిట్ అయినప్పుడు దాన్ని ఎంజాయ్ చేయడంలో తప్పులేదు. కానీ, అది సమాజానికి, ముఖ్యంగా చిన్నారులకు తప్పుడు సంకేతాలు ఇవ్వకూడదు, 'మందు బాటిళ్లతోనే రీల్స్ చేయాలా? టీ గ్లాసులతో చేయండి, కాఫీతో చేయండి.. తప్పులేదు. కానీ ఆల్కహాల్ జోలికి వెళ్లకండి' అని ఆయన సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారు, ఏ రకమైన వీడియోలు చూసి ప్రభావితం అవుతున్నారు అనేది గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం సినిమా ప్రమోషన్ల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో అనిల్ రావిపూడి చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.



Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131

# తెలుగు మాట్లాడితేనే ఉద్యోగం నిబంధన రావాలి

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**గుంటూరు,జనవరి23:** తెలుగులో మాట్లాడితేనే ప్రభుత్వ ఉద్యోగం అనే ఉత్తర్వులు తీసుకురావాలని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అప్పుడే అందరూ మాతృభాషను గౌరవిస్తారని చెప్పారు. ప్రభుత్వం విద్య, వైద్యం ఉచితంగా అందించాలన్నారు. శుక్రవారం మంగళగిరిలో పర్యటించిన ఆయన.. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్‌తో కలిసి ఎన్నారై ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం నూతన భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. తెలుగు భాష కోసం కృషి చేసిన వారిని కొనియాడారు. రామోజీరావు ఈనాడు పత్రిక ద్వారా తెలుగు భాష కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. అందుకోసం ఆయన రెండు నిఘంటువులను రూపొందించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో సాంకేతిక విద్యను మాతృభాషలో అందిస్తారని చెప్పారు. అంతేకాదు వైద్యులు రోగులతో ఆప్యాయంగా మాట్లాడాలన్నారు. వారికి సమయం కేటాయించి అవసరమైతేనే స్కానింగ్, ఇతర పరీక్షలు చేయాలని సూచించారు. తన తల్లి కోరిక మేరకు తాను న్యాయవాది అయినట్లు ఈ సందర్భంగా చెప్పారు. పీపీపీ విధానంలో ఎలాంటి తప్పులు లేవని,. ఇది చాలా మంచి పద్ధతి అని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవన్నారు. ప్రైవేటు వైద్య కళాశాలలు వస్తేనే ఎక్కువ మంది వైద్యులు అందుబాటులోకి వస్తారని చెప్పారు.

# అన్నివర్గాలకు బ్యాంకర్లు రుణాలు ఇవ్వాలి

- ప్రైవేట్ వ్యక్తుల జోలికి వెళ్లకుండా చూడాలి
- చిన్నతరహా పరిశ్రమలు, డ్వాక్రాలకు రుణాలు అందాలి
- రుణాల రీ షెడ్యూల్ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- ప్రకృతి సేద్యం చేసే వారికి విరివిగా రుణాలు ఇవ్వండి
- బ్యాంకర్ల స్థాయి మీటింగ్‌లో కలెక్టర్లను కూడా ఆహ్వానించాలి
- రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి, జనవరి 23:** రుణాల రీషెడ్యూల్‌తో రూ. 1,108 కోట్ల మేర ఆదా చేయగలిగామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. ఎంఎస్ఎంఈలు, వివిధ కీలక రంగాలు అభివృద్ధి జరిగేలా బ్యాంకర్ల సహకారం అందించాలని కోరారు. వ్యాపారాల్లో బలహీనవర్గాలకు చేయూతనిచ్చే ఎంఎస్ఎంఈలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అమరావతిలో బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం, బ్యాంకర్లే వెన్నుదన్నుగా నిలవాల్సిన అవసరముంది. వాటి ప్రోత్సాహంతో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుంది. వైకాపా పాలనలో వ్యవస్థలు గాడి తప్పి ప్రభుత్వానికి క్రెడిబులిటీ పోయింది. పెద్ద ఎత్తున వడ్డీలకు అప్పులు తెచ్చారు. క్రెడిబులిటీ ఉంటే తక్కువ వడ్డీలకు రుణాల తీసుకురావొచ్చు. రాష్ట్రంలో 2 లక్షల కోట్ల మేర రుణాలను రీషెడ్యూల్ చేసుకునే అవకాశం ఉందని అంచనా వేశామని అన్నారు. ఇప్పటి వరకు రూ. 49వేలకోట్లు రీషెడ్యూల్ చేశాం. ప్రకృతి సేద్యం మరింత విస్తరించేందుకు బ్యాంకర్ల నుంచి ప్రోత్సాహం అందాలి. ఇకపై బ్యాంకర్ల సమావేశానికి జిల్లా కలెక్టర్లను కూడా ఆహ్వానించాలని చంద్రబాబు సూచించారు. ఈ సమావేశంలో అధికారులకు సీఎం చంద్రబాబు పలు కీలక అంశాలపై దిశానిర్దేశర చేశారు. వివిధ రంగాలకు ఇచ్చే రుణాలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ప్రైవేట్ వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే పరిస్థితి ఉండకూడదన్నారు. వ్యవసాయం సహా ఏ అవసరం వచ్చినా బ్యాంకుల వద్దకు వెళ్లి రుణాలు తీసుకునే పరిస్థితి రావాలని.. బ్యాంకర్లు ఆ దిశగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు విరివిగా రుణాలు ఇవ్వాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెన్యూవబుల్ ఎనర్జీకి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాయని వెల్లడించారు. డిస్కంలు కూడా కౌంటర్ గ్యారంటీ ఇస్తున్నాయని.. రెన్యూవబుల్ ఎనర్జీ రంగానికి బ్యాంకర్లు ఇచ్చే రుణాలపై మరింత చొరవ చూపాలని దిశానిర్దేశర చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రుణాలు పెద్దఎత్తున ఇవ్వాలని..అప్పుడే అన్నిరంగాల్లో వారు ఎదుగుతారని చెప్పుకొచ్చారు. వారికోసం ప్రభుత్వం చేయాల్సింది చేస్తోందని.. బ్యాంకర్ల వైపు నుంచీ సహకారం ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలని.. పేద, ధనికుల మధ్య తారతమ్యాలు పోవాలని సూచించారు. రాజధాని అమరావతిని ఫైనాన్స్ సంస్థలకు కేంద్రంగా చేయాలని భావిస్తున్నామని వ్యాఖ్యానించారు. బ్యాంకులతో సహా వివిధ ఆర్థిక రంగ సంస్థలు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నాయని సీఎం వివరించారు. ఇటీవలే 15 బ్యాంకుల కార్యాలయాల ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని.. సంబంధిత నిర్మాణాలు మరింత ఊపందుకుని త్వరితగతిన పూర్తి కావాలని సూచించారు సీఎం. డ్వాక్రా సంఘాలను బలోపేతం చేసిన విధంగానే.. ఫార్మర్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్లను బలోపేతం చేయాలని మార్గనిర్దేశర చేశారు. టిడ్కో ఇళ్ల విషయంలో జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకపోవడం వల్ల లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఆ టిడ్కో ఇళ్లకు రుణాలు ఇచ్చేందుకు కూడా బ్యాంకర్లు అంగీకరించడం లేదని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి తమ వైపు నుంచి ప్రయత్నిస్తున్నామని.. బ్యాంకర్లు కూడా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. డ్వాక్రా గ్రూపు బ్యాంక్ ఖాతాలపై 15 రకాల ఛార్జీలు వేస్తున్నారని, బ్యాంకర్లు ఈ ఛార్జీలను తగ్గించాలన్నారు. భూ రికార్డులను ప్రక్షాళన చేస్తున్నామని.. వైసీపీ ప్రభుత్వం 22ఏ పేరుతో భూ వివాదాలు సృష్టించిందని ప్రస్తావించారు. ఇప్పుడీ భూ రికార్డులకు పూర్తి స్థాయిలో భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. బ్యాంకర్లు కూడా బ్యాంక్ ఖాతాల కోసం క్యూఆర్ కోడ్ విధానాన్ని ప్రవేశపెడితే బాగుంటుందేమో ఆలోచించాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే దావోస్ పర్యటన ముగించుకుని శుక్రవారం అమరావతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. వచ్చీరాగానే నేరుగా సచివాలయానికి చేరుకుని రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశానికి హాజరయ్యారు. వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా ఇప్పటి వరకు వ్యవసాయం, అనుబంధ రంగాలకు రూ. 2.96 లక్షల కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు అందజేశారు. అలాగే కౌలు రైతులకు రూ. 1,490 కోట్ల మేర వ్యవసాయ రుణాలిచ్చారు. ఎంఎస్ఎంఈలకు రూ. 95,714 కోట్ల మేర రుణాలను బ్యాంకర్లు జారీచేశారు. ఈ సమావేశంలో అమరావతిని ఫై÷నాన్షియల్ హబ్‌గా తీర్చిదిద్దే అంశంపై సీఎం చంద్రబాబు చర్చించారు. రాజధానిలో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ ఏర్పాటుపై బ్యాంకర్లతో చంద్రబాబు సమాలోచనలు జరిపారు. అంతేకాకుండా.. ఏపీ టిడ్కో రుణాలు, డ్వాక్రా సంఘాల లింకేజీ, కేంద్ర పథకాలు, స్టార్టప్‌లకు బ్యాంకుల సహకారం వంటి కీలక అంశాలపై సీఎం సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కొండపల్లి శ్రీనివాస్, చీఫ్ సెక్రెటరీ విజయానంద్, యూనియన్ బ్యాంక్ ఎండీ, ఆర్‌బీఐ ప్రాంతీయ డైరెక్టర్, నాబార్డు జీఎం తదితరులు హాజరయ్యారు. అలాగే వివిధ బ్యాంకుల ప్రతినిధులు, జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ డైరెక్టర్లు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**ఆ తరవాతే ప్రాజెక్ట్ పూర్తి చేసి ప్రారంభిస్తాం**

**వెలిగొండ ప్రాజెక్టును పరిశీలించిన మంత్రి నిమ్మల**



**ఒంగోలు, జనవరి 23:** నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. శుక్రవారం వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్, ఫీడర్ కెనాల్ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఫీడర్ కెనాల్ వెంట నడుచుకుంటూ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. అనంతరం మీడియాతో నిమ్మల.రామానాయుడు మాట్లాడుతూ ?. వారం రోజులలో సిఎం చంద్రబాబు వెలిగొండ ప్రాజెక్టు పనులను స్వయంగా పర్యవేక్షించి, సమీక్ష చేపడతారు అని వెల్లడించారు. రూ. 456 కోట్లతో చేపట్టిన ఫీడర్ కెనాల్ లైనింగ్, 5.3 కి.మీ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ పనులకు చంద్రబాబు భూమి పూజ చేస్తారని తెలిపారు. ఈ ఏడాది సీజన్ మొదలయ్యేలోగా నల్లమల సాగర్ రిజర్వాయర్ నింపే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయన్నారు. 5 ఏళ్ళ జగన్ పాలనలో టన్నెల్-2లో 745 మీటర్లు బెంచింగ్, 705 మీటర్లు లైనింగ్, మాత్రమే చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో 18 నెలల్లోనే 6579 మీటర్ల బెంచింగ్ పనులు, 3644 మీటర్ల లైనింగ్ పూర్తి చేశామన్నారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళలో బెంచింగ్ 745 మీటర్లు చేస్తే, కూటమి ప్రభుత్వం లో 18 నెలల్లోనే 6,579 మీటర్లు పూర్తి చేశాం అని చెప్పారు. డిసెంబర్ లో 504 మీటర్లు, జనవరిలో 312 మీటర్లు, మొత్తంగా 816 మీటర్ల లైనింగ్ పనులు చేశామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం 5 ఏళ్ళలో చేసిన లైనింగ్ పనిని, తాము 50 రోజుల్లోనే చేసి చూపించామన్నారు. ప్రభుత్వం నుండి అనుమతులు రాగానే టన్నెల్-2లో టిబిఎం మెషిన్ తొలగింపు పనులు మొదలుపెడతామన్నారు. ఫీడర్ కెనాల్ లో 10 క్యూసెక్కుల నీరు వెళ్ళినా గట్లు తెగిపోయి, గ్రామాలు మునిగిపోతాయని నిపుణుల కమిటీ చెప్పినా, వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదు అని అన్నారు. నేడు వెలిగొండ ఫీడర్ కెనాల్ కు చంద్రబాబు భూమి పూజ చేస్తుంటే నాడు పూర్తయినట్లుగా జాతికి అంకితం అంటూ మోసం, దగా చేశారు అని మంత్రి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రూ. 456 కోట్లతో ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్ పనులు మొదలుపెట్టి, జూన్ నాటికి పూర్తిచేయబోతుందని ప్రకటించారు. నిర్వాసితులకు నష్టపరిహారం అందించిన తరువాతే, వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. చుక్కనీరు ఇవ్వకుండా, జాతికి అంకితం అంటూ? ప్రకాశం జిల్లా రైతులను మోసం చేసి, జగన్ చరిత్రలో సరిదిద్దుకోలేని తప్పిదం చేశారని మంత్రి నిమ్మల.రామానాయుడు దుమ్మెత్తిపోశారు.

# రూ.లక్ష లోపు రుణమాఫీ



**నారాయణపేట, జనవరి,23(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లాలోని చేనేత కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఋణ మాఫీ పథకములో భాగముగా చేనేత కార్మికులు తీసుకున్న రూ. 1.00 లక్ష వరకు మాఫీ చేయడం జరిగినదఅఉ చేనేత జవుల శాఖ సహాయ సంచాలకులు బాబు తెలిపారు. పశుసంవర్ధక, క్రీడలు ఉ యువజన సర్వీసుల శాఖలు మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి, కుంభం శివకుమార్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ నారాయణపేట సదా శివారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ పేట చేతుల మీదుగా నారాయణపేట జిల్లాలోని (8) బ్రాంచ్ లలో (106) మంది చేనేత కార్మికులకు సంబందించి రూ. 65,93,854/- వ్యక్తిగత ఋణములు మాఫీ చెక్కులను చేనేత కార్మికులకు అందజేయడం జరిగింది. బాబు, సహాయ సంచాలకులు చేనేత, జౌళి శాఖ మహబూబ్ నగర్ విజయ్ కుమార్, సహాయ అభివృద్ధి అధికారి, లావణ్య, సహాయ అభివృద్ధి అధికారి ద్వారా చెక్కులు అన్ని బ్యాంకు మేనేజర్లకు ఇవ్వడం జరిగింది. ఋణ మాఫీ జరగడం వలన చేనేత కార్మికులు తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, మత్స్య శాఖ అధ్యక్షుడు కాంత్,సలీం ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపల్ కమిషనర్ గా రామ్ దుర్గా రెడ్డి



**ఖమ్మం , జనవరి 23 :( సమయం న్యూస్ ) :** కల్లూరు మున్సిపల్ కమిషనర్ గా రామ్ దుర్గ రెడ్డి నియమితులయ్యారు. బదిలీపై కల్లూరు మున్సిపల్ కమీషనర్ గా నియమితులైన రాందుర్గ రెడ్డి, జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు

## ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్ ప్రారంభం



**మల్లేపల్లి, జనవరి 23 :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (గ్రీన్ ల్యాండ్స్), సేవా భారతి, మెర్సీ మిషన్, రామ్‌కీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం నిర్వహిస్తున్న ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ క్యాంప్‌కు మల్లేపల్లి లోని డా. ఈశ్వరచందర్ చారిటబుల్ హాస్పిటల్‌లో ఘనంగా శ్రీకారం చుట్టారు. క్యాంప్‌లో భాగంగా జనవరి 23న స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజున డా. సుదర్శన్ రెడ్డి, డా. గులాబీ రాణీలు మొత్తం 64 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్, డీసీపీ పరవస్తు మధుకర్ స్వామి గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మికుమారి గారు మాట్లాడుతూ, లక్షల రూపాయల విలువ చేసే ప్లాస్టిక్ సర్జరీ చికిత్సను ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పేద ప్రజలకు అందించడం అభినందనీయమని ప్రశంసించారు. సమాజ సేవ పట్ల లయన్స్ క్లబ్, సేవా భారతి, మెర్సీ మిషన్ సభ్యుల అంకితభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ (గ్రీన్ ల్యాండ్స్) ప్రతినిధులు విద్యాభూషణ్, రఘునాథ రెడ్డి, రామ్‌కీ ఫౌండేషన్ నిర్వాహకులు రామిరెడ్డి, డా. సరస్వతి, దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. క్యాంప్ ద్వారా మరింతమంది పేద, నిరుపేద రోగులకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ -సుధాలక్ష్మి**



**యాలాల మండలం, జనవరి,23(సమయం న్యూస్) :** వసంత పంచమి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. యాలాల మండల పరిధిలోని సంగేశీకుర్దు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పంచామి వేడుకల్లో గ్రామ సర్పంచ్ సుధాలక్ష్మి హాజరయ్యారు. వసంత పంచమి వేడుకలతో పాటు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులతో అక్షరభ్యాస కార్యక్రమాన్ని చేపట్టారు. వసంత పంచమి చిన్నారుల విద్యాభ్యాస జీవితంలో ఉన్నతంగా నిలిచేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ ం పరమేష్, ఉపసర్పంచ్ వెంకటేష్,ఏఏసీసీ చెర్మెన్ నవిత, టీపీయుఎస్ రాష్ట్ర భాద్యులు లక్ష్మీకాంతరావు తదితరులు ఉన్నారు.